303212

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

నమ్మకమైన బంగారం, వజ్రములు నగలకు
LKS జ్వాయలర్సు
ఫోన్: 32775
టెలిగ్రాము: GOLDHOUSE
203, N.S.C. బోస్ రోడ్డు, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

100% టెరికాట్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మి జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ.

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 277

విజయవాడ, గురువారం 9-1-1969 THE ANDHRA PATRIKA 4ఉదయం *** 6 పుటలు 12 పైసలు

విశాఖకు గొట్టాలద్వారానే గోదావరినుంచి నీరు సరఫరా

అంచనాల తయారీకి పథకం అమలుకు సిబ్బందిమంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 8

గోదావరినుంచి విశాఖపట్నానికి గొట్టాలద్వారా మంచినీటి సరఫరా పథకం అమలుచేయడానికి పథకం వివరాల అంచనాలు సేకరించడానికి రెండు డివిజనులు అవసరమైన సిబ్బంది ప్రభుత్వం మంజూరు చేస్తోందని రవాణాల నిర్మాణశాఖ మంత్రి జి. వి. నరసింగరావు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ నరసింగరావు ఇలా చెప్పారు: రోజుకు 200 లక్షల గ్యాలనుల పథకం అమలు చేస్తే 12 కోట్ల రూపాయలకు వ్యయం తగ్గక పోవచ్చు. 500 లక్షల గాలనులు రోజుకు మంచి నీరు సరఫరా చేయవలసివచ్చినట్లయితే 18 కోట్ల రూపాయలకు తగ్గక పోవచ్చు. మొదట ఆరు మైళ్ళు గోదావరినుంచి మామూలు కాలవ త్రవ్వాలనుకున్నారు. కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వచ్చి చూసి వెళ్ళాక10 మైళ్ల దాకా యీ కాలువ త్రవ్వి రాజానగరంనుంచి గొట్టాలలో నీరు తీసుకు వెడతారు. తునినుంచి విశాఖపట్నం వరకు గొట్టాలు వెళ్లే మార్గాన్ని గురించి జరిపిన పరిశీలన బాగానే ఉందని కేంద్రమంత్రి అభిప్రాయపడినారు. రాజమండ్రి నుంచి తుని దాకా కాలువ గొట్టాలు వెళ్లే మార్గం కంటె మూర్పు అవసరమని అభిప్రాయపడినారు. ఈ పథకం అంచనాలు త్వరలో తయారవుతాయి. పని కూడా ప్రారంభం అవుతుంది.

స్లోవాక్ నాయకుడు కొలొటొకా

చెక్ పార్లమెంటు అధ్యక్షునిగా నియామకం

ప్రాగ్, జనవరి 8: చెకోస్లొవాకియామొదట ఫెడరల్ పార్లమెంటుకు స్లొవాకియా ఉప ప్రధాని పీటర్ కొలొటొకాను అధ్యక్షుడుగాను జోసెఫ్ స్మర్కోవస్కీని ఉపాధ్యక్షునిగాను నియమించాలని చెక్ కమ్యూనిస్టు పార్టీ ప్రెసీడియం నిన్న రాత్రి నిర్ణయించింది.

శ్రీ కొలొటొకా సంస్కరణ వాదిగా పరిగణింపబడుతున్నారు. కాని అభ్యుదయవాదులు మాత్రం స్మర్కోవస్కీని మొదటినుంచి బలపరుస్తూ, పార్లమెంటు అధ్యక్షపదవిని ఈయనకు ఇవ్వకపోతే సమ్మెలు చేయిస్తామని ప్రకటించారు.

స్మర్కోవస్కీ చెక్ జాతీయుడు. కాగా కొలొటొకా స్లొవాక్ జాతీయుడు.

——o:o——

షిల్లాంగ్, జనవరి 8: అస్సాంలోకి పాకిస్తానీలు చొచ్చుకు రావడం గత కొన్ని నెలలుగా పెరుగుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ లాలా టి బి ప్రకటించారు.

భారత్-ఇరాన్ భావసమైక్యత

రాణి షాబానో అభిభాషణ

ఆగ్రా, జనవరి 8: ప్రేమ, స్నేహాల సందేశాన్ని అందజేసే నిజమైన దూత సాహిత్యమేనని ఇరాన్ షా బానో (రాణి) నిన్న యిక్కడ అన్నారు.

ఆగ్రా విశ్వ విద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ప్రసంగిస్తూ, ఈ భాషా బంధం భారత్, ఇరాన్ దేశాలను పెక్కు సంవత్సరాలుగా మరింత సన్నిహితం చేసిందని, ఆధ్యాత్మిక భావావేశ భాషలు మాట్లాడడం దీనివల్ల సాధ్యమైందని ఆమె వివరించారు.

భారత్ పర్షియన్ కవులు, కవయిత్రులు పెరిగిన 'కళాడోలిక'అని ఆమె అభివర్ణించారు. తమ పర్యటనలో తాము భారత్ కళా నిధేపాలలో కొన్నింటిని చూడ గలిగామని, ఉభయ దేశాల మధ్య నెలకుని వున్న ఆత్మీయ సామరస్యం ఆకర్షనీయతను మరింత మునిశితంగా గుర్తించ గలిగామని ఆమె చెప్పారు.

పర్షియన్ పదకోశాలు, నిఘంటువులు ఇరాన్‌లో కన్నా భారత్‌లోనే అధికంగా ప్రచురితమైనవని, పర్షియన్ భాషలో మొట్ట మొదటిపత్రికా 'హిందూస్థానీ' 1810లో కలకత్తాలో ప్రచురించబడిందని ఆమెఅన్నారు.

రవీంద్రనాథ్ టాగోర్ రచనలు పర్షియన్ భాషలోకి అనువదించడం గురించి పర్షియన్ భాష పట్ల ఆయన తీవ్ర ప్రగాఢ ఆసక్తిని గురించి ప్రస్తావిస్తూ ఈ దృష్టితో చూసినప్పుడు సారస్వత వారసత్వంలో ఉభయులకు గల పాలుపట్ల తమ భావాలను భారతీయులు మరింత ప్రగాఢంగా అవగాహన చేసుకొన గలుగుతున్నారని తాము భావిస్తున్నామని ఆమె చెప్పారు.

షా బానో తన ప్రసంగం ముగించినప్పుడు సభికులు చిక్కులు పిక్కటిల్లేటట్లు హర్షధ్వానాలు చేశారు.

ఇరాన్ ప్రజా జీవితంలో అత్యుత్తమసాంప్రదాయాలకు, ఇరాన్ సంస్కృతిలో అత్యుత్తమ లక్షణాలకు ఆమె ప్రతినిధి అని, ఆర్ట్స్ శాఖ డీన్ డాక్టర్ ఆర్. ఎన్. సత్సేనా గౌరవ పట్టాలో పేర్కొన్నారు.

ఆమె ప్రపంచంలోని ప్రముఖ మహిళలో ఒకరని, తమ దేశానికి ఆమె ఎంతో సేవ చేశారని, భారత్—ఇరాన్‌లమధ్య స్నేహసంబంధాలు పెంపొందించడంలో ఆమె విశిష్టపాత్ర నిర్వహించారని వైస్ చాన్సెలర్ డాక్టర్ వాహి అన్నారు.

తిరువేంద్రం, జనవరి 8: అన్ని కేరళ హైస్కూళ్లలోను విద్యార్థులతో ఎన్నికైన పార్లమెంటులు ఏర్పాటు జరుగనున్నది. ఇందుకు సంబంధించిన ఆదేశాలు హెడ్‌మాస్టర్లకు రాష్ట్ర విద్యాశాఖ వారు పంపిస్తున్నారు.

సిర్హాన్‌పై విచారణ వాయిదా

రాబర్ట్ కెన్నెడీ హత్య కేసులో ముద్దాయి

లాస్‌ఏంజెల్స్, జనవరి 8: సెనేటర్ రాబర్ట్ కెన్నెడీని హత్య చేశాడని ఆరోపించబడిన సిర్హాన్ బిషరాసిర్హాన్ విచారణ నిన్న ప్రారంభమైన కొద్ది సేపటికే ముద్దాయి తరపున న్యాయవాదుల ప్రతిపాదనపై వాయిదాపడింది.

సిర్హాన్‌పై హత్యారోపణ చేసిన జ్యూరీ సవ్యంగా ఏర్పడలేదని, అందువల్ల ఆ ఆరోపణను రద్దు చేయాలని ముద్దాయి తరపు ప్రధాన న్యాయవాది శ్రీ గ్రాంట్‌కూపర్ కోరారు.

లాస్‌ఏంజెలెస్ నగరంలోని న్యాయ మందిరం ఎనిమిదవ అంతస్థులోని కోర్టు గదిలో కట్టుదిట్టమైన రక్షక భటుల బందోబస్తుతో విచారణ ప్రారంభమైంది. ముద్దాయి తరపు న్యాయవాదులు, సుపీరియర్ కోర్టు న్యాయమూర్తి శ్రీ హెర్బర్ట్ వాకర్‌కు ప్రైవేట్‌గా పెక్కు విషయాలు వివరించవలసి వచ్చినందున విచారణకు ఒక గంటసేపు అంతరాయం కలిగింది.

తిరిగి విచారణ ప్రారంభమైన అనంతరం ఒక జట్టు జ్యూరర్లను కేసు విచారణకు పోజరయ్యేందుకు, మరొక జట్టు జ్యూరర్లను శిక్ష నిర్ణయించేందుకు నియమించాలన్న ప్రతిపాదనను న్యాయమూర్తి త్రోసిపుచ్చారు.

——o:o——

పెనన్—గ్ ద్వారా సమగ్ర వివరాలు: సోవియట్ శాస్త్రజ్ఞుల ఆశాభావం

మాస్కో, జనవరి 8: నాల్గు నెలల్లో పెనన్—5 ఉపగ్రహం శుక్రగ్రహాన్ని చేరుకొన్నప్పుడు, రేడియోధార్మికమైన శుక్రగ్రహానికి సంబంధించిన విశేషాలను అనేకం వెల్లడించడం సాధ్యం కాగలదని సోవియట్ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఆదివారంనాడు ప్రయోగించబడిన యూనిన—5 ఉపగ్రహం బరువు 2500 పౌండ్లు.

ఈ ఉపగ్రహం ద్వారా ఏ వివరాలను తెలిసికోవలసిందీ నిన్న ప్రభుత్వ వార్తాసంస్థ ఇజ్వెస్తియాలో సోవియట్ విజ్ఞాన శాస్త్ర అకాడెమి సభ్యుడయిన శ్రీ కిరిల్ కొండ్రాట్యేవ్ వివరించారు.

——o:o——

న్యూఢిల్లీ, జనవరి 8: మాంసకృత్తులు పుష్కలంగా కలిగి వున్న పిల్లల ఆహారం 'బాలహార్'ను 25 వేల టన్నులకు పైగా తయారు ఆహార సంస్థవారు తయారుచేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద వివిధ రాష్ట్రాలలోని పాఠశాలలకు దీనిని సప్లయి చేస్తారు.



కామన్వెల్త్ సభలో పాక్ ప్రతినిధికి విల్సన్ మందలింపు

లండన్, జనవరి 8: కామన్వెల్త్ ప్రధానుల సభ అధ్యక్షుడు బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్, ఈ సభలో ద్వైపాక్షిక సమస్యలు చర్చించబడవని పాక్‌విదేశాంగమంత్రి శ్రీఅర్షద్ హుస్సేన్‌కు గుర్తు చేయడంతో మార్ల్‌బరో హౌస్‌లో 17 వ కామన్వెల్త్ ప్రధానులసభ నిన్న మధ్యాహ్నం చర్చలో ప్రారంభించింది.

అంతర్జాతీయ పరిస్థితిపై శ్రీ మైకేల్ స్టూవర్ట్ అర్ధ గంట సేపు ప్రకటనచేసిన అనంతరం శ్రీ అర్షద్‌హుస్సేన్ మాట్లాడూతూ భారత్, పాకిస్తాన్ మధ్య విభేదాలకు కాశ్మీర్ మూల కారణమంటూ భారత్ పాకిస్తాన్ సమస్యను చర్చలోకి చొప్పించడానికి ప్రయత్నించినప్పుడు శ్రీ విల్సన్ ఆయనకు హితవు చెప్పారు.

బ్రిటిష్ పాలన గురించి ఎగుమతి, దిగుమతి, కూడా [illegible] నప్పుడు యిది ప్రపంచ ప్రాముఖ్యం గల సమస్య కాబట్టి తగు సమయం వచ్చినప్పుడు చర్చించవచ్చు నని ఆయన అడ్డుతగిలారు.

నాగర్‌కోయిల్‌లో పోలింగ్ పూర్తి

—75 శాతంవరకు పోలింగ్

నాగర్‌కోయిల్, జనవరి 8: నాగర్‌కోయిల్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి నేడు పోలింగ్ పూర్తిఅయిన ఉపఎన్నికలో మొత్తం 5 లక్షల మంది వోటర్లలోను 75 శాతానికిపైగా వోటు చేశారు.

సాయంకాలం అయిదు గంటలకు పోలింగ్ పూర్తి అయింది.

ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సేన్‌వర్మ దాదాపు 35 పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన అనంతరం సాయంకాలం ఈ సమాచారాన్ని విలేఖరులకు తెలియజేశారు.

పోలింగ్ ప్రశాంతంగా సాగేగా జరిగిపోయిందన్నారు.

జస్టీలలోను, పల్లెలలోను కూడా పోలింగ్ సరుకుగా సాగింది. మధ్యాహ్నానికి 55—60 శాతం వోట్లు పోలు జరిగాయి. మధ్యాహ్నం రెండు గంటలసేపు మందకొడిగా జరిగినా, ఆ తర్వాత జోరుగా సాగింది.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినందున ప్రధాన ఎన్నికల అధికారిని అన్నిపార్టీల నాయకులు అభినందించారు.

నాగర్‌కోయిల్ పట్టణంలో ఈ ఉదయం 10 గంటలకల్లా 20 నుంచి 25 శాతంవరకు వోటర్లు వోట్లు వేశారని అధికార వర్గాలవారు తెల్పారు.

కోస్తాలోని కోతావల్ అసెంబ్లీ నియోజక వర్గం ప్రాంతంలో పోలింగ్ ప్రారంభమైన మూడు గంటలలోగా సుమారు 40 మంది వోటర్లు వోట్లు వేశారు.

మధ్యాహ్నం వరకు ఎక్కడా అక్రమమైన వోట్లు పడలేదని అధికారులు చెప్పారు.

పోటీలో పాల్గొంటున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులు—శ్రీ కె. కామరాజు, డా. ఎం. మధియాస్, శ్రీ ఎం. ఎం. అలీ— పెక్కు పోలింగ్ బూత్‌లను చూచి వచ్చారు.

పోలింగ్ ఉదయం మాదిరిగానే కొనసాగితే సాయంత్రానికి 80 శాతానికి పైగా వోట్లు పోలు కాగలవని వారు చెప్పారు.

1967 సార్వత్రిక ఎన్నికలలో ఇక్కడ 73 శాతం వోట్లు పోలయ్యాయి.

వోటర్ల రిజిస్ట్రేషన్‌లో ఆలస్యం అవుతున్నదని కోతావల్ ప్రాంతంలోని ఒక పోలింగ్ బూత్ వద్ద కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేయగా, రిజిస్ట్రేషన్ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయవలసిందని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ సేన్‌వర్మ అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు.

నాగర్‌కోయిల్ పట్టణంలో తెల్లవారుజాము నుంచి జనం బారులు తీరి పోలింగ్ బూత్‌ల వద్ద నిల్చున్నారు. ప్రత్యేకించి స్త్రీలు వరుసలు నడుగున కనిపించాయి. పసిబిడ్డల తల్లులు కూడా చాలా మంది జనవరుసలో కనిపించారు.

నియోజక వర్గంలో నిన్న రాత్రి కొన్ని దవుర్జన్య చర్యలు సంభవించినప్పటికీ నేడు పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది.

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ సేన్‌వర్మ పెక్కు పోలింగ్ బూత్‌లకు వెళ్లి, ఏర్పాట్లను తనిఖీ చేసివచ్చారు. జిల్లా కలెక్టరు శ్రీ సీతారామదాస్, శ్రీయుతులు, బి. జి. కరుణతిరువన్ (కాంగ్రెసు), ఎస్. ఎ. గణేశన్ (స్వతంత్ర), జి. పి. చిందన్ (మార్క్సిస్టు), మరియుస్వామి (స్వతంత్ర) సహా వివిధ పార్టీల నాయకులు ఆయన వెంట వెళ్లారు.

వృద్ధుని ఉత్సాహం

బెస్‌రాన్ (61 సంవత్సరాలు) అనే రిటైర్డైన వైద్యాధికారి ఒకరు తన చక్రాలకుర్చీలో బయలుదేరి, స్కాట్ క్రిస్టియన్ కాలేజీపోలింగ్ బూత్‌కు వచ్చి వోటు వేశారు.

పక్షవాతంతో బాధపడుతున్న ఒక వ్యక్తిని తోడుపట్టి పోలింగ్ బూత్‌లోకి తీసుకు వెళ్ళవలసి వచ్చింది.

వాడస్పెరీలో 72 ఏళ్ల వయస్సు గల ఒక వృద్ధురాలిని ముగ్గురు వ్యక్తులు పోలింగ్‌బూత్ వద్దకు మోసుకు వచ్చారు.

ఎన్నికలు జరిగే 4 రాష్ట్రాలలో

మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటుకు స్వతంత్రపార్టీ సిద్ధం

కమ్యూనిస్టులతో మాత్రం కలవమని రంగా ప్రకటన: పార్టీ ఎన్నికల ప్రణాళిక విడుదల

న్యూఢిల్లీ, జనవరి 8: వచ్చే నెలలో మధ్యంతరం ఎన్నికలు జరుగనున్న నాలుగు రాష్ట్రాలలోనూ కాంగ్రెసు ఏనో అన్ని కమ్యూనిస్టేతర పార్టీలతోనూ కలసి, మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పాటుచేయడానికి తమ పార్టీ సుముఖంగా ఉన్నదని, స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడు ఇక్కడ చెప్పారు.

నాలుగు రాష్ట్రాలలోనూ ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాదనీ, సుస్థిరమైన పరిపాలన సమకూర్చడానికి మిశ్రమ మంత్రివర్గాలను ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమనీ శ్రీ రంగా భావిస్తున్నారు. రాష్ట్రాలలో మరోకసారి రాష్ట్రపతి పాలన ఏర్పాటు కావడం స్వతంత్రపార్టీకి ఇష్టం లేదు కనుక సుస్థిర పాలనకోసం కాంగ్రెసు పార్టీతో సైతం కలసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి స్వతంత్రపార్టీ వెనుదీయదన్నారు అయితే ఇందుకు కాంగ్రెసు, తదితర పార్టీలు కనీస ఆర్థిక, సాంఘిక కార్యక్రమానికి అంగీకరించాలని చెప్పారు.

ఏది ఏమైనప్పటికి ఎలాంటి పరిస్థితులోనూ తమ పార్టీ కమ్యూనిస్టు పార్టీలతో సహకరించదనికూడా మధ్యంతరంఎన్నికలకు స్వతంత్ర పార్టీ ప్రణాళికను విడుదల చేసూ శ్రీ రంగా స్పష్టం చేశారు.

ప్రజలకు ఏజాయితీలో కూడిన మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో దేశభక్తిగల అన్ని ప్రజాస్వామిక ప్రభుత్వాలు సహకరించవలసిన ఆవశ్యకతను గొప్పగా చెబుతూ, ప్రజలు స్వతంత్ర పార్టీకి స్పష్టమైన మెజారిటీ సమకూర్చకపోవడంవల్లనే, ఈ విధమైన సర్దుబాట్లకు తమ పార్టీ సిద్ధమైనదని శ్రీ రంగా తెల్పారు.

అయారామ్‌లు, గయారామ్‌లు పరిస్థితిని స్వప్రయోజనాలకు వినియోగించుకోకుండా ఉండాలంటే అన్ని ప్రజాస్వామిక పక్షాలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమనీ, ప్రజల శ్రేయస్సు కోసం పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వరాదనీ కూడా శ్రీ రంగా అన్నారు.

ఈ మూడు ఎన్నికల ప్రచారం గత ఎన్నికలలో జరిగినంత విద్వేష పూరితంగా జరుగకపోవచ్చునని మధ్యంతరం ఎన్నికలు జరుగనున్న అన్ని రాష్ట్రాలలోను ఇటీవల పర్యటించిన శ్రీ రంగా తెల్పారు. అభ్యర్థి ఫలానా పార్టీకి చెందిన వాడన్న భావంతో ప్రజలు గుడ్డిగా వోట్లు వేయరనీ, గత ఎన్నికలనుంచి ప్రతి అభ్యర్థి చేసిన కృషిని వారు పరిశీలిస్తారనిఆయన అన్నారు.

రాష్ట్ర సాహిత్య అకాడమీ

నూతన కార్యవర్గం ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి పునర్నిర్మాణం చేయబడిన సర్వసభ్య మండలి నేడు సమావేశమై శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని కొత్త అధ్యక్షులుగా 1969 జనవరి నుంచి అయిదేళ్ల పాటు ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

ఎన్నికైన మిగిలినవారి పేర్లు ఇవి:

ఉపాధ్యక్షులు శ్రీ గడియారం వెంకట శేష శాస్త్రి, కార్యనిర్వాహక మండలి సభ్యులు: శ్రీయుతులు కళాప్రపూర్ణ విశ్వనాథ సత్యనారాయణ, ఎం.ఆర్. అప్పారావు, పైడిపాటి సుబ్బరామశాస్త్రి, డాక్టర్ టి. వెంకటేశ్వరరావు, నోరి నరసింహశాస్త్రి, మరుపూరు కోదండరామరెడ్డి, సుబ్బన్న శతావధాని, బోయి భీమన్న, డాక్టర్ బి. రామరాజు, దాశరథి, దేవులపల్లి రామానుజరావు.

అకాడమీ వక్త డాక్టర్ దివాకర్ల వెంకటావధాని. ఆర్థిక సంఘానికి సర్వసభ్య మండలి ప్రతినిధి డాక్టర్ జి.ఎస్. రెడ్డి.

యు.పి. గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. రేపు విమానంలో ఢిల్లీకి వెడతారు.

27 టెలిగ్రామాఫీసులు 5 వేలకు విద్యుత్తు

—రాష్ట్రంలో పరిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8: రాష్ట్రంలో గల 27297 గ్రామాలలోను యింతవరకు 5920 గ్రామాలను మాత్రం విద్యుద్దీకరణ చేశారు. వ్యవసాయ పనులనిమిత్తం 103270 పంపు సెట్లకు విద్యుత్ సరఫరా చేయడం ద్వారా 586470 ఎకరాల సాగుకు తోడ్పడడం జరిగింది. ఇక్కడి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన విద్యుత్‌సౌధ ప్రదర్శనశాలలో పెట్టిన పార్టులలో యీ వివరాలను పేర్కొన్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎ. రాజగోపాలం, డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎం. సోమశేఖరరెడ్డి నేటి సాయంకాలం పత్రికా ప్రతినిధులకు యీ ప్రదర్శనశాలను చూపారు.

జిల్లాలవారీగా విద్యుత్ సరఫరా చేసిన పంపుసెట్ల సంఖ్యను, వివిధరంగాల విద్యుత్ వినియోగం వివరాలను కూడా యీ పార్టులలో పేర్కొన్నారు. పంపుసెట్ల విద్యుదీకరణ, విషయంలో చిత్తూరు ప్రథమస్థానం వహించింది. చిత్తూరులో ఇంతవరకు 18385 పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేశారు. ఈ విషయంలో శ్రీకాకుళంది చివరిస్థానం. ఈ జిల్లాలో 611 పంపుసెట్లను మాత్రం విద్యుదీకరణ చేశారు. కరీంనగర్‌జిల్లాలో 9378 పంపుసెట్లను, అనంతపురంజిల్లాలో 9144 పంపుసెట్లను, కృష్ణాజిల్లాలో 3904 సెట్లను, తూర్పుగోదావరిజిల్లాలో 6024 సెట్లను, పశ్చిమగోదావరిజిల్లాలో 4949, గుంటూరుజిల్లాలో 5452, నెల్లూరుజిల్లాలో 6132, ఖమ్మంజిల్లాలో 968 సెట్లను విద్యుదీకరణ చేశారు.

1967—68 లో రాష్ట్రంలో ఉత్పత్తయిన విద్యుత్తులో 18.5 శాతం మాత్రం వ్యవసాయ అవసరాలకు వినియోగించారు. పరిశ్రమలకు వినియోగించిన విద్యుత్తు 64 శాతం.

:o:——

ఖమ్మంలో ప్రదర్శన

తెలంగాణా హక్కుల రక్షణకై

ఖమ్మం, జనవరి 8: ఖమ్మంలోనేటి ఉదయం విద్యార్థులు వూరేగింపు జరిపి ఆంధ్ర నాయకులపై వ్యతిరేక వివాదాలు చేస్తూ, తెలంగాణా ప్రయోజనాలకు భద్రత కలిగించాలని కోరారు.

ఈ వూరేగింపు ఎలాంటి అవాంఛనీయమైన సంఘటన లేకుండా ప్రశాంతంగా ముగిసింది.

ఇదిలా ఉండగా ఖమ్మం కళాశాలకు చెందిన బి.ఏ. రెండవ సంవత్సరం విద్యార్థి ఒకరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణాను నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా ఇక్కడి గాంధి విగ్రహం ముందు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.

మునిసిపల్ వైస్ చైర్మెన్ శ్రీ కదిరాజ మూర్తికూడా సానుభూతిగా నిరాహార దీక్ష ప్రారంభించారు.

పాక్‌కు రష్యా ఆయుధాల వల్ల ఉద్రిక్తత పెరుగుదల

లండన్ గోష్ఠిలో భారత ప్రధాని విమర్శ

లండన్, జనవరి 8: పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలు సరఫరా చేయడం వల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరుగవచ్చునని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో విమర్శించారు.

రష్యా— పాకిస్తాన్‌ల మధ్య సన్నిహిత సంబంధం భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నదా? అని ప్రశ్నించగా లేదు అనిఆమె ప్రత్యుత్తరమిచ్చారు.

వారు ఎవరితోనైనా స్నేహం చేయవచ్చు. నిజానికి ప్రతివారు స్నేహంగా ఉండాలనే మా ఉద్దేశ్యం. అయితే వారు ఆయుధాలు సరఫరా చేయడంవల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తత ఎక్కువ అవుతుంది అని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ ఉద్రిక్తత ఎక్కడకు దారి తీస్తుంది అని ప్రశ్నించగా శ్రీమతి గాంధి ఇలా ప్రత్యుత్తర మిచ్చారు: మాకు సంబంధించినంతవరకు ఎక్కడకూ దారితీయదు. మాకుశాంతి కావాలి. మేము ఎవరి మీద దాడి చేయబోవడం లేదు. పాకిస్తాన్ మీద అనలే చేయం.

లండన్ వాణిజ్య టి. వి. కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఆమె ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

నిక్సన్‌కు నాసర్ లేఖ

కైరో, జనవరి 8: ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ గమాల్ అబ్దుల్ నాసర్, అమెరికా నూతనాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్‌కు సుదీర్ఘమైన లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నదని పి.టి.ఐ. విలేఖరి బాజిరన్ వ్రాస్తున్నాడు.

ఆంధ్రనుంచి జపానుకు మిర్చి ఎగుమతి అవకాశాలు

పరిశీలనకు వచ్చే వారంలో జపాన్ వాణిజ్య బృందం ఆగమనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ నుంచి విశేషంగా మిర్చి దిగుమతికి అవకాశాలను గురించి పరిశీలించేందుకు, ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న జపానీస్ వాణిజ్య బృందం వచ్చేవారం ఆంధ్రకు రానున్నది.

కేంద్ర వాణిజ్యమంత్రిత్వశాఖ కొంతకాలంక్రితం ఆంధ్రమిర్చిని పచ్చగింద జపాన్ పంపింది. అయితే ఆంధ్ర మిరపకాయలు జపానీయులకు ఎక్కువ ఘాటు అనిపించాయి. ఘాటు తక్కువగా వుండే రకాలను వారు కోరుతున్నారు.

మిర్చి ఉత్పత్తిదారులు కారం ఎక్కువ వుండే ఎర్రమిర్చికే బదులు, కారం తక్కువగా వుండే మిర్చిరకాలను ఉత్పత్తిచేస్తే, వాటిని ఎంతమేరకైనా దిగుమతి చేసుకోనగలమని జపానీయులు భారత్‌కు చెప్పారు.

మిర్చి ఉత్పత్తిదారులు పై రకం మిర్చిని అధికంగా ఉత్పత్తి చేయగలరన్న ఆశాభావాన్ని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ వ్యక్తం చేస్తున్నది. కారం తక్కువరకం మిర్చి దిగుమతికి జపాన్ సంసిద్ధత తెలపడంతో, ఇప్పుడు ఈరకం మిర్చికి మంచిధర కిట్టుబాటు కాగలదు.

10 మంది సభ్యులుకల జపాన్ బృందం గుంటూరు, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలలో పర్యటిస్తుందని తెలుస్తోంది.

హైదరాబాద్‌లో నెహ్రూ విగ్రహం

ఆవిష్కరించే నాయకుడు ఇంకా లభించని స్థితి

హైదరాబాద్, జనవరి 8: ఇక్కడి ప్రముఖకూడలి అయిన ఆబిడ్స్‌లో నెలకొల్పిన జవహర్‌లాల్ నెహ్రూ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం కోసం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌వారు ప్రముఖ వ్యక్తికోసం అన్వేషిస్తున్నారు.

ఈ విగ్రహావిష్కరణ చేయవలసిందిగా ప్రధానమంత్రిని, ఉపప్రధానిని కోరారు. కాని ఈ విషయంలో కార్పొరేషన్ వారి కృషి ఇంతవరకు ఫలించలేదు.

ఈ కాంస్య విగ్రహానికి 40 వేల రూపాయలు ఖర్చు అయింది. దీన్ని ఆబిడ్స్‌లో నూరు వరాల క్రితమే ప్రతిష్ఠించారు. శాంతి విప్పుమైన వాసాన్ని నెహ్రూ వదులుతున్నట్లుగా ఈ విగ్రహం మలచబడింది.

నేడు ఇక్కడకు వస్తున్న దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, పాతబస్తీలో నెలకొల్పబడిన లోకమాన్య బాలగంగాధర తిలక్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

శబరి వంతెన వచ్చే ఏడాదికి పూర్తి

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు వెల్లడి

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, జనవరి 8:

42 లక్షల రూపాయలతో శబరినదిపై నిర్మాణం చేస్తున్న వంతెన వచ్చే ఏడాది పూర్తి అవుతుందని రాష్ట్రాల రవాణాల నిర్మాణశాఖమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేటి మధ్యాహ్నం సచివాలయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ జె. వి. నరసింగరావు ఇలా చెప్పారు: రెండేటి ఏడాది యీ వంతెన కోసం 9 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఈ ఏడాది 11 లక్షలు కేటాయిస్తున్నారు. 9 లక్షల ఖర్చు కాగా, వచ్చే ఏడాది 15 లక్షల రూపాయలు కేటాయిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణంతో శ్రీశైలం నుంచి రాజమహేంద్రవరానికి 160 మైళ్ల పొవలసిన రస్తా 105 మైళ్లతగ్గుతుంది. చింతూరు, మారేడుపల్లి, రస్తా 25 లక్షల రూపాయలతో బాగు చేయబడుతుంది.

గిరిజన ప్రాంతాలలో ఇంత వరకు 207 లక్షల రూపాయలు రస్తాల నిమిత్తం ఖర్చు పెట్టబడింది. ఇంకా 175 లక్షలరూపాయలు ఖర్చు పెట్టవలసి ఉంది 6వేల లక్షలరూపాయలు యీ మధ్యన వెచ్చించబడినాయి. గిరిజన ప్రాంతాలలో రస్తాల నిర్మాణానికి అడవుల సంపద సద్వినియోగం కావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

దుకాణంలో శవం

హైదరాబాద్‌లో దారుణ సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: పోలీసు స్టేడియం సమీపంలో గల గాజుల దుకాణంలో శ్రీ చంద్రబాను (50) హత్య కావించబడినాడు.

పనిలోకి వచ్చిన నౌకరులు దుకాణంలో శవాన్

ప్రకటన

గవర్నమెంటు లాటరీలు

రు.20,00,000లున 1500 ప్రయిజులు. పంజాబు, కేరళ, హర్యానా, నైపాలి గవర్నమెంటు లాటరీలు టిక్కెట్టు 1కి రు. 1.20 పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ గవర్నమెంటు లాటరీలు టిక్కెట్టు 1కి రు. 2.20 మీకు కావలసిన టిక్కెట్లకు దిగువ అడ్రసుకు మనియార్డర్లు పంపండి. బి. రామకృష్ణ, డిస్ట్రిబ్యూటరు, సాలూరు, శ్రీకాకుళం జిల్లా, ఎ.పి.

ఏజెంట్లు కావలెను

నెలకు 500 మిదగాని లేక ఆకర్షణీయమైన కమీషన్‌పై నగాని ఆర్టు సిల్కు చీరలు, టెరిలిన్ షర్టులు,పాంట్ గుడ్డలు, స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు వగైరాలు ఆర్డర్లు పొందుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత షరతులకు, కాపీలకు, పూర్తి నిడువుగల కాంపిల్స్‌కు వ్రాయండి:
Arvind Agencies (A. P. M. 44)
P. O. Box 1408, Delhi—6

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్ "ఎస్‌కార్ట్ 68"

రు. 320 వెలగల సభ్యత 3బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించేపద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు సంపగలము.
Japan Agencies (E-10)
P. B. 1194, Delhi—6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు)
డిపార్టుమెంటు
నాగార్జునసాగర్ ప్రాజెక్టు
కుడికాలువ

టెండరునోటీసు నెం.17/68-69

ఈ దిగువ సుదహరించిన పనికి L. S. కాంట్రాక్టు ఫారములో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీయరు, నాగార్జునసాగర్ డెనాల్టు సర్కిల్, లింగంగుంట్ల, నర్సరావుపేట పోస్టు, గుంటూరు జిల్లా వారిచే లిజస్టరు చేయబడిన P. W D క్లాసు II సివిల్ కాంట్రాక్టర్లనుండి మరియు నాగార్జునసాగర్ కాలువల చీఫ్ యింజనీయరు వారి అనుమతికోరబడి విశ్వాసి పొందిన సంస్థల నుండి సదరు ఆఫీసులో 12—2—1969 తేదీ సాయంకాలము 4 గం. వరకు తీసుకొనబడి అదేరోజున 4—30 ని. తెరువబడును.
1) పనిపేరు:— నాగార్జునసాగర్ జవహరు కాలువ (కుడికాలువ) కి. మీ. 138.40 నుండి 140.01 వరకు (పైపుల 85/0 నుండి 87/0 వరకు) త్రవ్వుట.
2) ధరావత్తు సొమ్ము: రూ. 21,600/—
3) పని పూర్తిచేయు కాలము : 18 నెలలు
4) టెండరు షెడ్యూలు ఖరీదు :రు.30-9(

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులో 29—1—1969తేదీవరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళు 4—2—1969 తేదీ నుండి సూపరింటెండింగ్ ఇంజనీయరు వారి కార్యాలయమునుండి సదరు కార్యాలయము పనిచేయు వేళలలో పొందవచ్చును.

పైన ఉదహరించిన ప్రకారము టెండరు షెడ్యూలు ఖరీదు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోగాని, నాగార్జునసాగరు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు. లింగంగుంట్ల వారిపేర డిమాండు డ్రాఫ్టును దరఖాస్తు ఫారములతో జతపరచి, సూపరింటెండింగ్ యింజనీరు వారి పర్సనల్ అసిస్టెంట్ గారికి పంపుకొనవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ప. రా:—స్థిరధరావత్తు సొమ్ము చెల్లించే విషయము నాగార్జునసాగర్ కాలువల చీఫ్ యింజనీయరు గారివద్ద రు. 50,000 ధరావత్తు చెల్లించిన కాంట్రాక్టుదార్లు మాత్రము, పైన సుదహరించిన ధరావత్తు సొమ్ములో 2/3 వ వంతు మాత్రమే చెల్లించిన, పూర్తి స్థిరధరావత్తు చెల్లించినట్లు పరిగణింపబడుదురు.

(సం.) ఎ. వి. రాఘవరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్,
లింగంగుంట్ల.

శ్రీకాకుళం దాడులపై
బి. రాజగోపాలరావు వ్యాఖ్య

శ్రీకాకుళం, జనవరి 8: భారతదేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగచేయడానికి చైనా, పాకిస్తాన్‌లు కలసి పన్నుతున్న అంతర్జాతీయ కుట్రలో భాగమే శ్రీకాకుళం జిల్లాలోని ఉగ్రవాదం దాడులని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాజగోపాలరావు పేర్కొన్నారు.

ఈ అల్లరులు బాగా యోచించి క్రమబద్ధంగా జరుపుతున్నవేనని ఆయన అన్నారు. ప్రభుత్వం గట్టిగా దీనిని ఆణచివేయాలన్నారు.

విద్రోహ కార్యకలాపాలలోను, గెరిల్లా యుద్ధ యంత్రంలోను పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో దళాలు శిక్షణ యిచ్చి యితర జిల్లాలకు పంపుతున్నట్లు శ్రీ రాజగోపాలరావు పేర్కొన్నారు. అందువల్ల యీ దాడులుబక్క శ్రీకాకుళం జిల్లాకు మాత్రమే పరిమితమైనా యని ప్రభుత్వం భావించరాదన్నారు.

వ్యాపారము

నెలకు రు. 600/— సంపాదించండి. మా "Escort" 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లకు 30% కమీషన్‌పై ఆర్డర్లు పొందుటకై ఏజంట్లు కావలెను. మా ఉచిత షరతులకు, కాంపేర్ ట్రాన్సిస్టర్ నకు వ్రాయండి. JAPCO (APM-27) P.B 1382, Delhi-6.

తల వెంట్రుకలు

భారీయెత్తున తల వెంట్రుకలు సప్లయిచేయగలవారినుండి రెమీ మరియు యితర నమూనాలతోను, సరసమైన ధరలతోను కొటేషనులు కోరడమైనది. ఆర్డరు యిచ్చినవెంటనే సప్లయి చేయగలిగి యుండవలెను. సరకు యెగుమతికి తగినట్లుగాను మరియు మంచి స్థితిలోను పంపవలెను.
వివరములకు:
బుహారీ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
241, ఎస్.ఎన్.సి. బోస్ రోడ్, మద్రాస్-1.
వారిని 15 జనవరి 1969 లోగా పని దినములలో ఏ నాడైననూ ఉ॥ 10 గంటలు — మ॥ 1 గంట మధ్య సంప్రదించవలెను.

రు. 10/—లకు ట్రాన్సిస్టర్



నెలకు రు. 10 వంతున వాయిదాలపై చెల్లించి రు. 325/— విలువ గల ప్రపంచ ప్రఖ్యాత నేషనల్ 6 బ్యాండ్ ఆల్ వరల్డ్ (న్యూమాడల్) పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. నేడే ఆర్డరు వ్రాయండి.
UNITED INDIA CORPORATION
Halka 52 (T-19) AMRITSAR

ది పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్
పాలకొల్లు, ప॥ గో॥ జిల్లా.
వేలం నోటీసు

20—1—1969 తేది మధ్యాహ్నం 3 గంటలకు ఫ్యాక్టరీ ఆవరణయందు 100 టన్నుల వంటచెరకుగాను, యిటుక ఆవులకు, బాయిలర్లకు పనికివచ్చు ఎండుకలప వేలంవేయబడును. వలయువారు రూ 250/— దరావతుగా చెల్లించి పాటయందు పాల్గొనవచ్చును. యితర వివరములు, షరతులు ఆఫీసు నుండి పొందవచ్చును.
(సం.) వై. రామమూర్తి,
మేనేజింగు డైరెక్టరు

ది పాలకొల్లు కోఆపరేటివ్
అగ్రికల్చరల్ అండ్ యిండస్ట్రియల్
సొసైటీ లిమిటెడ్,
పాలకొల్లు, ప॥ గో॥ జిల్లా.
నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా మా పంచదార ఫ్యాక్టరీయందు యిటుక ఆవులకు, రైసుమిల్లు బాయిలర్లకు, వంట చెరకునకు, అట్టలు తయారుచేయుటకు పనికివచ్చు క్రొత్త చెరకుపిప్పి అమ్మకమునకు కలదు. వలయువారు, రేటు, అదితరవివరములుఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.
(సం.) వై. రామమూర్తి,
మేనేజింగు డైరెక్టరు.

ది పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, పాలకొల్లు, ప. గో. జిల్లా.
టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరింపబడిన పనులు చేయుటకుగాను 10—1—69 తేది సాయంకాలము 3 గంటల వరకూ సీల్డు టెండర్లు తీసుకొనబడును.

వ. సంఖ్య	పనుల వివరము	ఎస్టిమేటు విలువ	కట్టవలసిన డిపాజిట్టు.
1. (ఎ)	ఫ్యాక్టరీ గోడవునులవద్ద నుండి పంచదార బస్తాలను పాలకొల్లు రైల్వేస్టేషనుకు రవాణా చేయుట, (సుమారు 1¾ మైళ్ళు)		
(బి)	ఫ్యాక్టరీ గోడవునుల వద్ద నుండి రాష్ట్రములోనున్న ముఖ్యపట్టణములోని ఫ్యాక్టరీ డీలర్సు యొక్క గోడవునులకు పంచదార బస్తాలను రవాణా చేయుట.	రు. 30,000	రు. 750

షరతులు నిబంధనలు ఆఫీసు నుండి పొందవచ్చును.
(సం.) వై. రామమూర్తి,
మేనేజింగు డైరెక్టరు.

ఇజ్రేల్‌కు ఆయుధ సరఫరా బంద్
ఫ్రాన్స్ హెచ్చరిక చర్య

పారిస్, జనవరి 8: ఫ్రాన్సు ఇజ్రేలుకు అన్నిరకాల ఆయుధాలను రవాణా చేయటం నిలిపివేసింది.

ఈ వార్తను అధికార వర్గాలు నిన్న ధృవపరిచాయి. ఈ చర్య పారిస్ తీసుకొనడానికి కారణాలు ఇజ్రేలు ఆనాలోచితంగా బేరూట్‌పై దాడి చేయటమేనని కూడా ఈ వర్గాలు ప్రకటించాయి. ఈ దాడికి ఇజ్రేలు చెప్పిన కారణాలు చాలవని, అనవసరంగా యుద్ధ విస్తరణకే యిది దోహదిస్తాయని, కూడా ఫ్రాన్స్ భావించింది! ఫ్రెంచివారు ఇజ్రేల్‌కు రవాణాపై విధించిన ఈ నిషేధంవల్ల వెంటనే పన్నెండున్నర మిలియన్ పౌండ్లగుల వరకు రవాణా నిలిచిపోతుంది. కీటిలో అధికాంశం ఫ్రెంచి తయారీ అయిన ఇజ్రేలీ మిరేజ్‌జెట్‌లవిడిభాగాలున్నాయి. ఫ్రాన్స్ ఇదివరకే 1967 మధ్య ప్రాచ్యంలో యుద్ధ వజ్రలనలోనే మిరేజ్‌జెట్‌లను నిలుపు చేసింది.

ఈ రవాణా నిలుపుదల ఇజ్రేల్‌కు ఒక హెచ్చరికగా ఫ్రెంచి ప్రభుత్వం చేసింది. అయితే ఈ హెచ్చరికను ఇజ్రేలు పెడచెవిన బెడితే ఇంకా ఏయేమి చర్యలు తీసుకోవల్సింది ఫ్రాన్స్ వివరించలేదు.

ఈ ఆయుధ సంబంధమైన వాహనాలు, విడిభాగాలు రవాణా నిలుపుదలవల్ల ఫ్రెంచి జెట్ విమానాల పరిశ్రమకు గట్టి దెబ్బ తగులుతున్నదని వర్తకులు ఆందోళన చెందుతున్నారు.

గిరిజనుల చర్యలు
ఐ. జి. వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 8: శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లోని మూడు సంఘటనలకు చూచి మనం బెంబేలుపడిపోవలసిన అవసరం లేదని, మన పోలీసుబలాలు మనకు సరిపోగల పని ఆ ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఆత్మాజయరామ్ నిన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఈ సంఘటనలు ధనవంతులు, భూస్వాములలో భీతికలుగ జేయడానికి, వారిని హింసించడానికి జరుగుతున్నవని ఆయన భావించలేదు. ఎందుకంటే, ధనవంతుడైన ఒక వ్యక్తి యింటిని లూటీ చేసినవారు, అంతకంటే మరింత ధనవంతులై వుండి, అదే గ్రామంలో ప్రక్కప్రక్కన నివసిస్తున్న యితరులను ఏమీ అనలేదని ఆయన చెప్పారు.

ఈ దాడులకు మొత్తం నలుగురైదుగురు ఉగ్రవాదులు సారథ్యం వహిస్తున్నారని వారందరూ యింకా పోలీసులకు చిక్కలేదని ఐ. జి. పి. చెప్పారు. వారిలో ముఖ్యుడైన వెంపటి సత్యనారాయణ నాలుగైదేళ్ళుగాపోలీసుల కన్నుగప్పి తిరుగు తున్నాడని ఆయన అన్నారు. పోలీసులు వారికోసం దాడి జరిపితే గిరిజనులు ఆ గ్రామాలువదలి అడవులలోకి పారిపోతున్నారని, ముఖ్యంగా రాత్రిళ్ళుఅడవుల లోనే బస చేస్తున్నారని, అన్నీ దట్టమైనవి చిమ్మచీకటిగల అడవులు కావడం వలన వారిని పట్టుకోవడం కొంత కష్టమవుతున్నదని ఆయన వివరించారు.

నవంబర్ 25 సంఘటన తర్వాత, మళ్ళీ ఒక సంఘటన డిశంబర్ 27న జరిగిందని, ఈ మధ్యలో మామూలు వేడా పుండడానికి కారణం తెలియకుండా వున్నదని ఐ. జి. పి. చెప్పారు.

దాచ్చాణిగ్రామం గిరిజనులకు కీలకమైన స్థానమని, ఈ గ్రామానికి పోలీసు బృందం వెళ్ళినప్పుడు ప్రజలంతా పారిపోయారని ఆయన అన్నారు. ఇంకా ప్రత్యేక పోలీసు దళం ఒకటి అక్కడ బస చేస్తున్నది.

ఇక్కడ అడవులు సరిపడ్డులతోవున్నందువలన, ఒరిస్సాప్రభుత్వం సహాయాన్నికోరారా? అని అడగ్గా, ఒరిస్సా పోలీసు బలగం కొంత యిందుకు నియమింపబడినట్లు వింటున్నామనగానీ, రాయి మాత్రం కోరలేదని శ్రీ జయరాం చెప్పారు.

ఒరిస్సా ప్రభుత్వంలో ఆ రాష్ట్ర పోలీసు సహాయంకోసం సంప్రదించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం కూడా ఏమీ ఏర్పడ లేదని ఆయనవివరం చేశారు.

ఈ ఏజన్సీ ప్రాంతంలో ఉగ్రవాద నాయకులు రాష్ట్రంలోని యితర ప్రాంతాల, రాష్ట్రేతర ప్రాంతాల ఉగ్రవాద నాయకులతో సంబంధాలు నెలకొల్పుకొని, ఏమి చేస్తున్నారని, ఆసమీక్షిస్తున్నారా అని ప్రశ్నించగా, శ్రీ జయరాం అటువంటి సంబంధాలు గానీ, బయటి నక్సల్‌బరీ నాయకులనుంచి వారికి ఎటువంటి ఆదేశాలు వస్తున్నట్లుగాని సమాచారం లేదన్నారు. దేశంలో యితర ప్రాంతాలలో జరిగే నక్సల్‌బరీ సంఘటనలకు ఉగ్రవాదుల కమ్యూనిస్టుల సిద్ధాంతాల సాహిత్యానికి బహుశా గిరిజనులు ప్రభావితులు అయివుండవచ్చునని ఆయన చెప్పారు.

ఈ సంఘటనలు జరుగకుండా పరిస్థితిని అదుపులోకి లేవడానికి, పోలీసులుకమ్యూనిస్టులకు గిరిజనుల సహకారం పొందలేక పోయారా అని అడుగగా, ఏజన్సీ ప్రాంతం సువిశాలమైన ప్రాంతం కావడం వలన, అనేక కొండలు, అడవులు, లోయలు వలనవాలిగా సన్నిహితమైన సంబంధాలు నెలకొనేదానికి తమకు సాధ్యపడలేదని ఆయన పేర్కొన్నారు.

ఇంతవరకు సుమారు పందొమ్మిది మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, గిరిజనుల మధ్యన జరిగిన సమావేశాలలోగానీ, కాల్పులలోగాని పోలీసులు కేవలం గాయపడ్డారనేదేనని ఆయన వివరించారు.

కేంద్ర సిబ్బందికి ఉద్యోగానుమతి
ఎస్.ఎం. బెనర్జీ అసంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 8: సెప్టెంబర్ 19న సమ్మెలో పాల్గొన్న కారణంగా, ఆర్డినెన్సు లోని 4వ సెక్షన్ ప్రకారం అరెస్టు లేదా ప్రాసిక్యూషన్ అయిన నేరానికి గాను సర్వీసు రద్దు అయినవారి విషయంలో కూడా ప్రధానమైన మరొక మినహాయింపు ఇచ్చారు. అసలు విషయాలు ధృవీకరించబడిన తర్వాత ఇలాంటి వారిని కూడా ఉద్యోగాల్లో చేర్చుకుంటారు.

ఈ ప్రభుత్వ నిర్ణయంవల్ల ఉద్యోగులకు విధి మేలు జరగలేదని రక్షణ ఉద్యోగులసమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చెప్పారు. సాధ్యమంతి ఉద్యోగులపై అర్డినెన్సు 4వ సెక్షన్ క్రిందను భారత శిక్షాస్మృతి 88వ సెక్షన్ క్రిందను కేసులుపెట్టారని, యీ సెక్షన్‌ల క్రింద అరెస్టు అయినవారినందరినీ తిరిగి తీసుకోవాలనీ అన్నారు.

సమ్మెలో పాల్గొన్నారన్న కారణంపై ఒక నెల జీతం యిచ్చి ఉద్యోగాలనుంచి తీసివేసిన సుమారు మూడు వేలమంది తాత్కాలిక సిబ్బంది విషయాన్ని యీ ఉత్తర్వులో ప్రస్తావించలేదన్నారు.

రైల్వే ఆఫీసర్లకు 'అప్‌గ్రేడ్' పథకం
సూతన సంవత్సర కానుక: రైల్వే మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 8: రైల్వేలో పని మరింత సమర్థవంతంగా సంతృప్తికరంగా నిర్వహింపబడేటందుకు దోహద ప్రక్రియగా క్లాసు 1 క్లాస్ రెండు, క్లాస్ మూడు సిబ్బందులకు రన్నింగ్ స్టాఫ్‌కి కూడా వర్తించే పథకాన్ని యీ ఏడాదికి, 8 కోట్ల రూపాయలు వ్యయం కాగలమేరకు ప్రభుత్వం కొత్త సంవత్సరం కానుకగా రూపొందించింది అని రైల్వేల మంత్రి శ్రీ పూనాచా నిన్న పి. టి. ఐ. విలేకరికి యిచ్చిన యింటర్వ్యూలో చెప్పారు.

ఒకటోతరగతి అధికార్ల విషయంలోకొన్ని ఉద్యోగాలను 13 నుంచి 16 వందల దాకా అప్‌గ్రేడు చేయటం జరిగింది. 13 నుంచి 16 వందలదాకా గాక 16 నుంచి 1800 దాకా గ్రేడును చేయడం జరిగింది. 700 నుంచి 1250 దాకా వున్న స్కేలును 1300 నుంచి 1600 దాకా అప్‌గ్రేడు చేయటం జరిగింది.

క్లాసు 2 ఆఫీసర్ల విషయంలో రివర్సన్ తప్పించే నిమిత్తం కొన్ని పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ పూనాచా చెప్పారు. పైస్కేలులో మూడేళ్ళపని చేసిన ఆఫీసర్లుతిరిగి దిగువ స్థాయికి మార్చివేయబడకుండా యీ వర్గ తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. పోతే క్లాసు 3 గుమాస్తాలకు ప్రమోషన్‌లు సాధే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి అన్నారు.

కామన్వెల్త్ సభపట్ల ఇయాన్ స్మిత్ నిర్లక్ష్యం

సాలిస్‌బరీ, జనవరి 8: రొడీషియా తిరుగుబాటు ప్రభుత్వ ప్రధాని ఇయాన్‌స్మిత్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ కామన్వెల్తు సభకు లోగడాలు గౌరవ ప్రతిష్టలు లేవనీ అక్కడేం జరిగినా, వారేం తీర్మానాలు చేసినా తాము పాటించంగా సత్కరించుకోబోమని అన్నారు.

4 వ పుటలో

కేంద్రం పెట్టుబడి తగ్గే సూచన
రాష్ట్రాలు హెచ్చువాటా కోరుతున్నట్లు

న్యూఢిల్లీ, జనవరి 8

నాలుగవ ప్రణాళికలో కేంద్ర రంగంలో పెట్టుబడిని రు. 8,300 కోట్లుగా ప్రణాళికా సంఘం ఇటీవల నిశ్చయించింది. కాని ఈ నెలాఖరులోగాని, వచ్చేనెల ప్రారంభంలోగాని జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ఈ పెట్టుబడి మొత్తంలో కొంత తగ్గింపు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జాతీయాభివృద్ధి మండలి నిర్ణయం తీసుకోకుండానే, కేంద్ర రంగం పెట్టుబడిని ప్రణాళికా సంఘం నిర్ణయించడానికి కేంద్ర ముఖ్యమంత్రి శ్రీ సంబూర్ణానంద్ అభ్యంతరం చెప్పడంతోపాటు, నాలుగవ ప్రణాళిక పెట్టుబడిలో రాష్ట్రాలకు హెచ్చు వాటా ఉండాలని ఇటీవల ప్రణాళిక సంఘంలో చర్చలు జరిపిన వారిలో కనీసం ముగ్గురు ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు స్పష్టంగా చేశారు.

రాష్ట్రాల ప్రణాళికలకు వనరులలోటును అనుమతిస్తే తప్ప, ముఖ్య మంత్రులలో కోర్కెలను ఆమోదించాలంటే కేంద్ర పెట్టుబడిలో కోత తప్పదు.

రాష్ట్రాల ఇతర కోర్కెలు కూడా అనేకం ఉన్నాయి. వీటివల్ల పరోక్షంగా కేంద్ర ప్రణాళిక వనరులు తగ్గుతాయి.

ఈ కోర్కెలలో ఒకటి కేంద్రానికి చెల్లించవలసిన బకాయిల చెల్లింపులను పునఃపరిశీలన చేయాలని, ఈ విషయంలో కొంత సదుపాయం కలుగజేస్తే తప్ప, తమ ప్రణాళికలను తగు ప్రమాణంలో రిలిజిట్టుకొనడం సాధ్యం కాదని రాష్ట్రాలు బాధిస్తున్నాయి.

అర్థిక శాఖ ఈ సమస్యను గురించి ఎరిగి వున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్రాలకు కొంత వెసులుబాటు కలుగజేసే సూచనలు కనిపిస్తున్నాయి.

రాష్ట్రాలు తమ ప్రణాళికలకు హెచ్చు కేంద్ర సహాయం ఇవ్వాలని కోరడం కూడా కేంద్ర పెట్టుబడి తగ్గడానికి కారణం అవుతుంది. రాష్ట్రాల ప్రణాళికలకు తమ వాటాగా కేంద్రం రు. 3500 కోట్లు కేటాయించింది.

పైసాన్స్ కమిషన్ ఇరాలు నివేదికలో తమకు హెచ్చు మొత్తాలు రాగలవని రాష్ట్రాలు భావిస్తున్నాయి.

ప్రణాళికా సంఘం ఇంతకు ముందు చేసిన సవరింపులు జట్టి, రాష్ట్రాల పెట్టుబడి రు. 6500 కోట్లు ఉండగలదు. దీనిలో కేంద్ర వాటాగు 3500 కోట్లు, రాష్ట్రాల సహకారం ద్వారా 1500 కోట్లు, మరో రు. 1500 కోట్లను రాష్ట్రాలు అదనంగా సమకూర్చుకోవలసి ఉంటుంది.

కేంద్ర రంగం పెట్టుబడి రు. 8300 కోట్లు ప్రాతిపదికపై, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలోను ప్రణాళిక సంఘం త్వరలో సంప్రదింపులు ప్రారంభిస్తుంది. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడులు జాతీయాభివృద్ధి మండలి సహకారం అనంతరమే ఖరారు కాగలవు.

గుంటూరులో దేశోద్ధారకి రోడ్డు
పురపాలక సంఘ తీర్మానం

గుంటూరు, జనవరి 8: గుంటూరు నగరంలో ప్రధాన రహదారులయిన స్టేషన్ రోడ్డుకు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి పేరిట నామకరణం చేయాలని నిన్న సాయంత్రం జరిగిన పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

పురపాలక సంఘం హాలులో దేశోద్ధారకుని చిత్రపటం ఆవిష్కరించాలని, ఆ తీర్మానంలో పేర్కొన్నారు. సమావేశానికి పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎన్. అంకమ్మనాయుడు, బాపూడి యజ్ఞనారాయణ, కనపర్తి నాగయ్య ప్రభృతులు మాట్లాడుతూ దేశోద్ధారకుని సేవలకుస్మృతి చిహ్నం ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. (స్వ. వి.)

జెరూసలెం, జనవరి 8: పశ్చిమాసియా సంక్షోభం పరిష్కారానికి బ్రిటన్, ఫ్రాన్స్ అమెరికాలకు సోవియెట్ యూనియన్ ఒక ప్రతిపాదన చేసినట్లు వచ్చిన వార్తలను గురించి తమకు తెలియదని ఇజ్రేల్ విదేశాంగ మంత్రిత్వశాఖ మొన్న రాత్రి ఖండించింది.

లండన్ "అబ్జర్వర్" పత్రిక ప్రతిపాదన గురించిన వార్త ప్రచురించింది.

జాతి సంబంధాలపై కామన్వెల్త్‌లో భేదాలు
మొదటి రోజు సభ తెర వెనుక గాథ

లండన్, జనవరి 8: కామన్వెల్త్ ప్రధానుల మహాసభ తెరవెనుక నిన్న జాతి సంబంధాలపై సంఘర్షణ జరిగింది. మహాసభలో పైకి కన్పిస్తున్న ప్రశాంతతి దీనివల్ల భగ్నమయ్యే ప్రమాదం ఏర్పడి తప్పిపోయింది.

ఈ వివాదంలో ఆఫ్రికన్లు, ఆసియనులు ఎరిస్పరం కలహించుకొని, యిద్దరూ కలసి బ్రిటన్‌లో కలహించడం జరిగింది. వెస్ట్ ఇండియన్లు ప్రేక్షకులుగా మిగిలిపోయారు.

బ్రిటన్‌కు కామన్వెల్త్ దేశాల ప్రజలు వలస రావడాన్ని క్రమబద్ధం చేసే మార్గాలను పరిశీలించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడానికి ఎనిమిది దేశాల సంప్రతులు అంగీకరించారు.

ఈ ప్రత్యేక బృందాన్ని అసలు సమస్యను పక్కదారి పట్టించడానికి ఉపయోగించవచ్చునని కొందరు ప్రతినిధులు ఆందోళన చెందారు.

కీన్యా, ఉగాండా, జాంబియా వంటి ఆఫ్రికా దేశాలలో తమ జీవనభృతి కోల్పోయి బ్రిటన్‌లో నివాసానికి ప్రయత్నించనున్న వేలాది ఆసియుల భవితవ్యం ఈ నిర్ణయంలో ముడి పడి వుంది.

కీన్యామంత్రి వివరణ

బ్రిటిష్ పాస్‌పోర్టులు గల కీన్యా ఆసియుల్ని బ్రిటన్ రాగోరితే అది బ్రిటన్ సమస్య అవుతుందని కీన్యా ఆర్థికాభివృద్ధిశాఖమంత్రి శ్రీ టాంఎంబోయా నిన్న యిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

బ్రిటిష్ పాస్‌పోర్టులు గల పదివేలమంది కీన్యా ఆర్థిక వ్యవస్థలు కీలక స్థానాలలో వుంటే కీన్యా ప్రభుత్వానికి క్లిష్ట స్థితి ఏర్పడ వీలున్నదని ఆయన అన్నారు.

వలస సమస్య పరిశీలనకు ఉపసంఘం

లండన్, జనవరి 8: అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక సమస్యలపై చర్చించే నిమిత్తం నిన్న మధ్యాహ్నం యిక్కడ కామన్వెల్తు ప్రధానులు సమావేశమైనారు.

బ్రిటిషు విదేశాంగమంత్రి మైకేల్ స్టీవర్టు చర్చను ప్రారంభిస్తూ, ప్రధాన మయిన అంతర్జాతీయ సమస్యలపై సమీక్ష చేశారు.

శ్రీ విల్సన్ తమ ప్రారంభోపన్యాసంలో యిలా అన్నారు. నైజీరియాలో పోరాటం పోరాటం జరుగుతున్న తరుణంలో మనం యిక్కడ సమావేశమవుతున్నాం. మనం యిక్కడ చర్చించబోయే ప్రతి విషయం నిర్మొహమాటంగా బాధ్యతాయుతంగా చర్చించబడుతుందనే నిర్వివాదాంశము.

ప్రపంచంలో సర్వజాతి సమాన విచక్షణ రంగ స్థలంలో ప్రధాన పాత్రనావిజృంభిస్తున్న తరుణంలో అన్నిజాతుల సమావేశమనదగిన యీ సమావేశం జాతివిచక్షణకు పూర్తి వ్యతిరేకంకావడం గమనార్హంలని శ్రీ విల్సన్ వివరించారు.

కామన్వెల్తు దేశాల మధ్య వలస సమస్యను పరిశీలించేందుకు కామన్వెల్తు ప్రధానుల సభ ఒక ఉపసంఘాన్ని నియమించింది.

పాకిస్తాన్ యీ ప్రతిపాదనను చేసినట్లు అధికార్వర్గాల ద్వారా తెలిసింది. ఈ ఉపసంఘంలో పాకిస్తాన్‌తోపాటు బ్రిటన్, భారత్, మైసూరు, కెన్యా,ఉగాండా, జాంబియా దేశాలు సభ్యులుగా వుంటానికి అంగీకరించాయి.

అది యిలా ఉండగా కెనడా భారత, పాకిస్తాన్‌ల వలస పాలులను కొంత వరకు తీసుకొనగలదని ఆ దేశపు ప్రధాన మంత్రి ఇల్లియట్‌ట్రూడీవ ప్రకటించారు. కెనడాదేశంలో మతం, జాతి, కోటాలలాంటి వేమీ జోక్యం చేసుకోని వలసవిధానం వున్నదని ఆయన అన్నారు.

పాక్, రొడీషియాలకు వ్యతిరేకంగా ప్రదర్శన

300 మంది ప్రదర్శకులు నిన్న కామన్వెల్తు సభకు ప్రతినిధులు వస్తున్న తరుణంలోను, లోపలవారు సమావేశాన్ని చర్చలు జరుపుతున్న తరుణంలోను మెట్రో ఎత్తున ప్రదర్శనలు జరిపారు. వారు రొడీషియాలో అధిక సంఖ్యాకుల పాలన పుడాలి అయా ప్రాంతం గురించి అయూబ్‌ఖాన్ కృత్రిమ రాజ్యాంగాన్ని రద్దు చేయాలి ముప్పగల వివాదాలు గల అట్టలను ప్రదర్శించారు. ప్రదర్శకులు చిన్న చిన్న సంఘాలుగా విడిపోయి ఆయా కామన్వెల్తు దేశాలకు చెందినవారు ఆయా సమస్యలపై ప్రదర్శనలు కొనసాగించారు.

ఈ ప్రదర్శకులలో బ్రిటన్‌లోని భారతీయ సమాజాల సంఘంవారున్నారు. వలస వస్తున్నవారి హక్కులకై వీరు ప్రదర్శనలు జరిపారు. వీరు ప్రధాని హరోల్డ్ విల్సన్‌కు ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందించారు అనుకున్నారు.

అశ్విక పోలీసు దళాలు ప్రదర్శకులను అదుపులో ఉంచాయి.

కామన్వెల్తు రాజ్యాల ప్రధానుల సర్వసభ్య సమావేశంలో ప్రధాని విల్సన్‌చేసిన స్వాగత సన్నాహానికి 29 మంది కామన్వెల్తు దేశాల ప్రతినిధులలోను అందరికన్నా సీనియర్ సభ్యుడైన శ్రీలంక ప్రధాని శ్రీ డడ్లీసేనానాయకే కృతజ్ఞత తెలిపారు. అటుతర్వాత వారికి లాంకాస్టర్ హౌస్ భవనంలో కామన్వెల్తు కార్యదర్శి అర్నాల్డ్‌స్మిత్ సత్కారం చేశారు.

—:o:o:—

ఆంధ్రప్రదేశ్ హరిజన క్రైస్తవ మహాసభ
విజయవాడలో ఆహ్వాన సంఘం ఏర్పాటు

విజయవాడ, జనవరి 8: జనవరి ఆఖరులో యిక్కడ జరగబోయే ఆంధ్రప్రదేశ్ హరిజన క్రైస్తవ మహాసభకు ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా శ్రీ అప్పికట్ల జోసెఫ్ (ఎం. ఎల్. స

పంచాయతీరాజ్ సంస్థల ద్వారా భూసంస్కరణల అమలు

కేంద్ర పరిశీలక బృందం సిఫార్సు

న్యూఢిల్లీ, జనవరి 8:

భూసంస్కరణ చర్యల అమలులో పంచాయతీరాజ్ సంస్థలకు అధికప్రాత్ర నివ్వాలని కేంద్ర సమాజాభివృద్ధి శాఖచే ఏర్పాటుచేయబడిన పరిశీలకబృందం సూచించింది.

ఈ పరిశీలక బృందం నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

భూమికి సంబంధించిన రికార్డులు, ముఖ్యంగా కౌళ్లను క్రమబద్ధం చేయడం, పల్లీ భూమిస్వాధీనం విషయంలో భూస్వామి హక్కు, కౌలు క్రమబద్ధం చేయడం, భూకమతాలపై విధించిన పరిమితి ఫలితంగా లభించే మిగులు భూమిపంపిణీ, భూమి దినామ బదిలీల నివారణ వంటి విషయాలలో పంచాయతీరాజ సంస్థలకు సంబంధం కలిగించవలయాలని ఈ బృందం సూచించింది.

భూసంస్కరణ చర్యల అమలులో పంచాయతీలకు ప్రయోజనకరమైన సంబంధం కలిగించేందుకు ప్రతి పంచాయతీలోను భూసంస్కరణల నిర్వహణపై పరిశీలన జరిపేందుకు ఉప సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించింది. సమాజంలోని బలహీన వర్గాల క్షేమస్థితికు దెబ్బతీసే అంశాలను ఈ ఉప సంఘం పరిశీలించాలి.

ఒరిస్సా రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ పి. రామనాథన్ అధ్యక్షత తన ఏర్పాటు ఆయిన ఈ పరిశీలక బృందం భూసంస్కరణ చర్యలలో పంచాయితీరాజ సంస్థలు సమాజాభివృద్ధి సంస్థల పాత్రను పరిశీలించేందుకు 1967 డిసెంబరులో కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడింది. సమాజాభివృద్ధి శాఖలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎ. ఆగా దీని కార్యదర్శి.

34 పుటలు గల ఈ పరిశీలక బృందం నివేదికలో పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో కైత్వారీ పద్ధతిలో గ్రామీణ భూమి శిస్తు నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.

సమర్థమైన భూసంస్కరణల కార్యక్రమానికి భూసంస్కరణల అమలు విషయంలో ప్రభుత్వం నుంచి గాని లేక, రెవిన్యూ బోర్డు నుంచి కానివచ్చే ఆదేశాలపై ఈ అంశాలను పంచాయితీరాజ సంస్థలకు అప్పగించవచ్చునని సూచించింది. సమాజాభివృద్ధి సంస్థకు భూసంస్కరణలలో ప్రత్యక్షంగా లోక్యం ఉండదని, అయితే అభివృద్ధి, సాంఘిక పంచే మ కార్యక్రమంలోనివి కమతాల వారు, భూమి దున్నే కౌలుదార్ల వల్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించింది.

గరిష్ఠ పరిమితి నిర్ణయం వల్ల లభించే మిగులు భూమి నిర్ణయంలో భూసంస్కరణలకు సంబంధించిన ఉప సంఘాలలో సంప్రతించి, వాటి నిర్ణయాలు ఆమోదించాలని పేర్కొన్నది.

ఈ నివేదికలో సూచించిన మరికొన్ని ముఖ్యాంశాలు ఇవి : భూసంస్కరణలపై ఏర్పాటు చేసే ఉప సంఘం మిగులు భూమి కేటాయింపు కార్యక్రమ నిర్వహించాలి. ఈ సంఘం భూమిలేని వ్యవసాయ కూలీలు, ఇతర దరఖాస్తుదారుల జాబితా నిర్వహించాలి.

ప్రభుత్వ బంజరు భూముల కేటాయింపు కూడా భూసంస్కరణల ఉపసంఘం చేసే సిఫార్సులపై జరగాలి.

రెవిన్యూ రికార్డుల వార్షిక పరిశీలన కార్యక్రమాన్ని కూడా పంచాయితీలు నిర్వహించాలి.

—:o:—

"కీన్యా వైఖరిలో మార్పులేదు"

లండన్, జనవరి 8: కెన్యాలోగల విదేశీయుల పౌరులకు క్రమేపీ పనులు తగ్గించటం నివాసానికి అనుమతి పత్రాలను యివ్వటం మాని వేయాలన్న వైఖరిలో కొట్టి మార్పు వుండబోదని, కామన్వెల్త్‌కు హాజరైన కీన్యా ప్రతినిధి వివరించింది. ముఖ్యంగా బ్రిటిష్ పాస్‌పోర్టులుగల భారతీయులకు, పాకిస్తానీయులకు యిది వర్తిస్తుందని యీ ప్రతినిధి పేర్కొన్నది.

■ బ్రిటన్‌వర్ణ వివక్షణను దృష్టిలో వుంచుకుని వలస పౌరులు అనేకులను బ్రిటన్‌లోకి రానివ్వకుండా కీన్యా వైఖరిలో మార్పును ఏతాకోరుతుందో అర్థం కావటం లేదని కీన్యా మంత్రి శ్రీ టామ్‌ఎమ్‌బియా అన్నారు.

రాజోలు కాంగ్రెస్ కార్యకర్తల శిబిరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8 : రాజోలులో కాంగ్రెస్ కార్యకర్తల శిబిరాన్ని జనవరి 26, 27, 28 తేదీలలో నిర్వహిస్తున్నారని, జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థి, యువ, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సదస్సు కాశాన్ని తీసుకొని తూర్పుగోదావరి నుంచి విరివిగా శిబిరంలో చేరాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఒక విజ్ఞప్తి ప్రకటన చేశారు. 25 వ తేదీ సాయం కాలానికి రాజోలు శిబిరంలో చేరాలని కూడా కోరారు.

కలకత్తాలో ఫిలింతారల క్రికెట్

కలకత్తా, జనవరి 8: జనవరి 12 నుంచి కలకత్తాలో బెంగాల్ గవర్నర్ వరదల నిధి సహాయార్థం నిలింతారల క్రికెట్‌ఆటఆడటానికి అంగీకరించారు. ఏర్పాట్లన్నీ పూర్తి అయినాయి. దీనిమూలంగా 4 లక్షల దాకా ఆదాయం వుండగలదని అంచనా.

రాజకపూర్, రాజేంద్రకుమార్, శశి కపూర్, బిశ్వజిత్, బలరాజసహానీ, సాధన, మాలాసిన్హా, తనూజా మున్నగు 21 మంది టాలీవుడ్‌తారలు యిందులో పాల్గొంటారు.

ఆదర్శ ప్రజా సేవకుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య



అనేక శతాబ్దముల క్రింద బుద్ధ ఘనవానుని దివ్య బోధనలను దేశ దేశాంతరములకు తీసుకునిపోయి విజ్ఞాన జ్యోతులను వెలిగించిన చరిత్రప్రసిద్ధమైన ఘంటసాల గ్రామం బ్రహ్మయ్యగారి జన్మస్థానం.

ఆయన గ్రామమువలె వంశమును పూర్వ ప్రతిష్ఠలు గలది. ఆయన తాత బ్రహ్మయ్య గారు. సైనికుడై స్వయం శక్తి సామర్థ్యములవల్ల సుబేదారు పదవి పొంది ఆత్మ గౌరవము అభిమానముగల శక్తి, పూజాదురంధరుడగు సవ్యవాది.

ఆయన తండ్రి వీరరాఘవయ్యగారు. విద్యా వినయసంపన్నుడై గ్రామాభివృద్ధికై కృషి చేసి ఆనాడు జమీందారీ వ్యతిరేక ఉద్యమములో ప్రసిద్ధిగాంచిన వ్యవహార దక్షుడు.

ఆయన పినతండ్రి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి. పట్టభద్రుడై పీడిత ప్రజల కొరకై పోరాడిన న్యాయవాది.

ఇక మన బ్రహ్మయ్యగారు జగమెరిగినవారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసులో సమర్థుడైన కార్యదర్శిగా ప్రజల ప్రేమను చూరగొనెను. ఆంధ్రరాష్ట్ర మేర్పడిన తరువాత సమర్థులైన పరిపాలనాధ్యక్షులుగా పేర్కొనబడిన కీ.శే. కళా వెంకట్రావు, నేటి పార్లమెంటు స్పీకరైన శ్రీ నీలం సంజీవ రెడ్డిగార్లు, ఆయనకు ఆ నాటి సహాయ కార్యదర్శులు, వీరిద్దరు వారిని అన్నా అని సంబోధించుటలో ఆయనకు అన్నా పదము ఏర్పడి పెద్దలు పూజ్యులు కాళేశ్వరావుపంతులు గారిచేకూడా అన్నా అని సంబోధించబడే అదృష్టము ఆయనకు కలిగినది.

ఆయన మనోవాక్కాయకర్మలా రైతు. ఆయన ప్రధాన కార్యదర్శిగానున్న సమయములో మునగాలపరగణాలో జమీందారుకు రైతులకు వచ్చిన తగాదాలో ఆయన కుదిర్చిన రాజీ బ్రహ్మయ్య అవార్డుగా చరిత్రలో ప్రసిద్ధమైనది. ఆయన జమీన్‌రైతు ఉద్యమ కర్మధారులలో ఒకరు. కృష్ణాజిల్లా జస్టిస్ పార్టీ బలవత్తరమగానున్న కాలములో ఆ పార్టీ ప్రముఖనాయకులు శ్రీ కొల్లిపర వెంకట రమణయ్యనాయుడు, చల్లపల్లి రాజా శ్రీ శివ రామ ప్రసాద్‌బహదూర్, అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, స్థానిక సంస్థలయందును, శాసనసభలకు ప్రత్యర్థిగ బ్రహ్మయ్యగారినే నియమించుట కాంగ్రెసు పెద్దలకు ఆయన ఎడల గౌరవము ప్రజలలో ఆయన ఎడల గల ప్రేమ వ్యక్తమవుతుంది.

స్వరాజ్య సమరములో ప్రతి ఘట్టములోను ఆయన మొదటి శ్రేణిలో పోరాడి 5 సం. 4 మాసములు శ్రీకృష్ణ జన్మస్థానము నలంకరించుట, వెయ్యి రూపాయిలు జరిమానా చెల్లించుకొనుట జరిగినది.

1958 సం. లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం కడు వేడుకతో బందరులో చేయడం, చేయుట ప్రశంసించవలసి ఉన్నది.

తిరిగి నెలల్లో అనవది పేరు రూపాయిల వసూలుచేసి అదివరకు బెజ్వాడ కాంగ్రెసు ఆఫీసుగా ఉన్న పబ్లిక్ భవనమును ఇంకా చెంది దానిపై బ్రహ్మయ్య పేరిట పూర్తి హోలును నిర్మించటం జరిగినది. ఆ ఉత్సవమునకు స్పీకర్ కాళేశ్వరరావు, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఉప ముఖ్యమంత్రి కె.వి. రంగారెడ్డి, శ్రీ కరా వెంకట్రావు వగైరా దాదాపు మంత్రులు అందే అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు సిదతల రంగారెడ్డి, శాసనసభ్యులు, కవులు, గాయకులు, పండితులు, ఆంధ్రదేశములోని ప్రజా నాయకులు పాల్గొని ఆ ఉత్సవమును దిగ్విజయం చేసినారు. తరువాత 1962 సం. లో బ్రహ్మయ్యగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడ్డి కాంగ్రెసులోని గ్రూపు రాజకీయములను సోగొట్టి కాంగ్రెసువారిలో ఐకమత్యము కలుగజేసి అఖిలభారత నాయకులైన కీ.శే. లైనలాల్‌బహదూర్‌శాస్త్రి, నాథార్, చవాన్ మొదలైన నాయకుల ఆశీర్వచనములు అందుకొనెను.

పంజాబు కేసరి లాలా లజపతిరాయ్, దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగార్ల శత వార్షికోత్సవ కమిటీలకు చైర్మెనుగా నిలువ మిత్రులై వారిచరిత్రలను తెలుగులో వ్రాయించి ప్రచురించుట జరిగింది.

ఆంధ్రపితామహ మాడపాటిహనుమంతరావు గారి తరువాత, ఆయన ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడి, ఆంధ్రప్రదేశ్ పెద్దలకు పెద్దగా తన విధ్యుక్త ధర్మం పార్టీ భేదములు కతితముగ సమరస భావములో శాసన నిర్మాణ చర్యలు జరిపి అన్ని రాజకీయ పార్టీల ప్రేమ ప్రశంసలనందుకొనిరి.

పల్లెటూరిలో పుట్టి, పెరిగి, సామాన్య విద్య సంపత్తి మాత్రమే కలిగి ఇట్టి సరుతర బాధ్యతలనునిర్వహించిన రైతుబిడ్డ అఖిలభారత వర్గములోని కొద్ది మందిలో ఒకరని ఆంధ్రులు గర్వించదగినది. అట్టి రైతు పెద్ద 70 సంవత్సరములు పూర్తి చేసుకుని 71 సం. లో ప్రవేశించిన సందర్భమున ఆయన సర్వ శక్తి సమన్వితుడై దేశ సౌభాగ్యమును పెంచునట్లు భగవానుడు ఆశీర్వదింపుగాక.

ఆయన షష్టిపూర్తి ఉత్సవములకు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా ఉండి కార్యధారమును దిగ్విజయముగా నిర్వర్తించిన శ్రీ పండితి కృష్ణారావుగారే చేలు దివిసీమ వైజ్ఞానిక సేవా సమితి ఆధ్వర్యమున బ్రహ్మయ్య సప్తతి పూర్తి ఉత్సవమునకు కర్తలుగాడై ఆయన పేరున ఒక భవన నిర్మాణము చేయుట ప్రశంసించవలసి ఉన్నది.

విద్యలో రాజకీయ వాదుల జోక్యం

ఫ్రాంక్ ఆంథోని నిశిత విమర్శ

మద్రాసు, జనవరి 8 : కొన్ని రాష్ట్రాలలో విద్య విషయంలో రాజకీయ వాదుల అనవసరమైన జోక్యం ఫలితంగా విద్యార్థులతరం ఒకటి పూర్తిగా దెబ్బతిన్నది. విద్యార్థి భవిష్యత్తు రాజకీయాల మూలంగా అయోమయంలో పడినదని పార్లమెంటు సభ్యుడు ఆంగ్లో ఇండియన్ వర్గం నాయకుడు ఫ్రాంక్ ఆంథోనీ నిన్న ఇక్కడ విమర్శించారు.

విద్యార్థులను కొన్ని రాష్ట్రాలు అజ్ఞానాంధకారంలో వుంచటానికి గట్టి ప్రయత్నంచేసినవనీ, ఆ విధంగా వారు సాంకేతిక నైపుణ్యం సాధించటానికి వీలులేకుండా చేసినవనీ శ్రీ ఆంథోనీ విమర్శించారు.

ఆంగ్లో—ఇండియన్ పాఠశాలల అభివృద్ధి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

బహిరంగంగా ఇంగ్లీషును నిందించే రాజకీయవాదులే, తమ పిల్లలను ఆంగ్లో—ఇండియన్ పాఠశాలలలో ప్రవేశపెట్టుటకుపోటీలో ముందు నిలబడుతున్నారని కూడా ఆయన పేర్కొన్నారు.

క్రమశిక్షణా రాహిత్యం, ప్రమాణాలక్షీణత అనే పెద్ద ఎడారిలో ఆంగ్లో—ఇండియన్ పాఠశాలలు, పటిష్టమైన ప్రదేశాలు (ఒయాసిస్)గా ఉన్నాయని ఆయన చెప్పారు.

విద్యకు, పరిపాలన నిర్వహణకు కూడా, ఇంగ్లీషు మాత్రమే దేశంలో అనుసంధాన భాషగా వుండటానికి తగినది అని చెప్పారు.

ఆంగ్లో—ఇండియన్ పాఠశాలల ఉన్నత ప్రమాణాలను నిలబెట్టుటకుగాను అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఒకటి చేపట్ట వలసిందని శ్రీ ఆంథోనీ యీ పాఠశాల అధిపతులకు విజ్ఞప్తి చేశారు.

—:o:—

కళాశాలలలో సంస్కృత బోధ

విద్యామంత్రి వివరణ

మహబూబ్‌నగర్, జనవరి 8 . విద్యా సంస్థలు చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యను నిర్ణయించాలని, అప్పుడు వారికి హాస్టలు వసతి, లేబరేటరీ, లైబ్రరీ మొదలయిన సౌకర్యాల విషయం ఒక పద్ధతిలో యోచించాలని విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు పేర్కొన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ సైన్సు కళాశాల (పాలెం) విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. మహబూబ్‌నగర్ కలెక్టరు శ్రీ వి.కె. ధార్ అధ్యక్షత వహించారు.

వయస్సుతో సంబంధం లేకుండా కళాశాల పరిపాలక సంఘంవారు విద్యార్థులకు సంస్కృతం బోధన చేయడానికి పూనుకొంటే తమ తోడ్పాటు ఉండగలదన్నారు.

కళాశాల పాలకవర్గం అధ్యక్షు డు శ్రీ కె. చంద్రారెడ్డి, ఎ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జె. జనార్దనరెడ్డి, కలెక్టరు శ్రీ వి.కె. ధార్ తదితరులు మంత్రికి స్వాగతం చెప్పారు.

కళాశాల కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

డాక్టర్ భూషణరావు

హైదరాబాద్, జనవరి 8 : వైద్య—ఆరోగ్య శాఖల డైరెక్టరు డాక్టరు ఇ. భూషణరావుకు జనవరి 15తో పదవీవిరమణకు వయస్సు (సూపర్ యాన్యుయేషన్) ఎస్తుంది. అందువల్ల 1969 జనవరి 6 నుంచి ఒక సంవత్సరం పాటు ఆయన సర్వీసును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.

నైలునదిలో బస్సు కూలి 40 మంది మృతి : కైరో పద్ద సంఘటన

కైరో, జనవరి 8.

జనంతో క్రక్కిరిసి ఉన్న ఒక బస్సు నిన్న రాత్రి ఇక్కడ నైలు నదిలో పడిపోయినందున 30 మంది నుంచి 40 మంది వరకు మరణించి ఉంటారని నగర పోలీసులు తెల్పారు.

బస్సులో నిల్చుని వున్న డ్రైవరు, బయటనుంచి ప్రయాణికులు బ్రతికి బయటపడ్డారు.

రక్షకదళాలవారు 11 శవాలను నీటిలోనుంచి బయటకు తీశారు. ఒక పెద్ద క్రేన్ సహాయముతో బస్సును నదిలోనికి బయటకుతీసేందుకు ప్రయత్నిస్తున్నారు.

బస్సు నదిలో పడి పోయేముందు ఒక చెట్టును ఢీకొని, నదిగట్టులో కొంతమేరకూలి గొట్టిందని చూచినవారు చెప్పారు.

ఎదురుగా వస్తున్న ఒక చిన్న కారును తప్పుకునే యత్నంలో డ్రైవరు బస్సును నది వైపు నడిపాడని కూడా వారు అన్నారు.

అదిలో అందిన సమాచారాన్ని బట్టి ఈ ప్రమాదంలో కనీసం 60 మందిమరణించి ఉంటారని అనుకున్నారు. అయితే ఆ తరువాత బస్సు డ్రైవర్‌చెప్పిన వివరాలనుబట్టి పోలీసులు తమ అంచనాలను సవరించుకున్నారు.

ఆసియనులకు వ్యాపార లైసెన్సులు

కీన్యాప్రభుత్వం ప్రకటన

నైరోబి, జనవరి 8: ఏ పౌరునికయినా వ్యాపార నిర్వహణకు లైసెన్సులను నిరాకరించే హక్కు, చట్టం ప్రకారం తనకు వున్నదని కీన్యా ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనలో ఇక్కడ తెలియచేసింది.

కీన్యాలోని ఆసియా పౌరులకు వారి వ్యాపారాలను కట్టిపెట్టవలసింగా నోటీసులను జారీ చేసిన చర్యను సమర్థించుకొనేందుకు యీ ప్రకటన జరిగింది.

లైసెన్సులు నిరాకరింపబడిన, లేక పాత లైసెన్సుల స్థానే కొత్తవి మంజూరు చేయబడని వ్యాపారస్థులు, వాణిజ్య పారిశ్రామిక మంత్రికి అప్పీలు చేసుకొనవచ్చునని, అప్పీలు చేయటానికి ఆధారమయిన పత్రాలను కూడా అతనికి అప్పీలు చేయాలనీ పై ప్రభుత్వ ప్రకటన వివరించింది

ఛౌ ఎన్‌లై అంత్యక్రియలు

ఆస్లో, జనవరి 8 : ఐక్యరాజ్యసమితి ప్రథమ ప్రధాన కార్యదర్శి శ్రీ ట్రిగ్వీలీ భవుతికి దేహానికి మొన్నటికిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

ఈ అంత్యక్రియలకు నార్వేజియన్ రాజ కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ, సమితి ఉపప్రధాన కార్యదర్శి డాక్టర్ రాల్ఫ్ బంచ్ ప్రభృతులు హాజరైనారు.

అన్ని ప్రభుత్వ భవనాలమీదగల జాతీయ పతాకాలను మొన్న సగంవరకు దించివేశారు.

VII అసిస్టెంటు సిటీ సివిల్ జడ్జి కోర్టు, నుడాన్. ఒ. పి. నెం. 50/68

వాది : నుడామలి

ప్రతివాదులు : (1) శ్రీ దుర్గా లాల్ సర్వీస్ (2 సి. పురుషోత్తం (3) మాధవ రాజ (4) డి.వ ంత్రశేఖరరావు (5) ఎం.రామారావు

వీరవాడుగా (Informa Pauperis) కు 10,000 రాబట్టుటకు దావాలుచేయబడిన పై ఒ. పి. దావా తేది 10-1-69 టి 10-45 గంటలకు విచారణకై వాయిదావేయబడియున్నది. ప్రతివాదులు కోర్టుకు హాజరు కానిచో, ఎక్సుపార్టీగా విచారింపబడి, తీర్పు నింపబడును.

వి. జానకిరామన్ & వి. గజపతి, వాది అడ్వకేట్లు.

సినీతారల అభిమానం పొందినవి

ఛార్ మినార్

చీరలు ముడతలు పడవు

కొనేందుకు ముందు ట్రేడ్‌మార్కు గమనించండి.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు :

లక్ష్మీ కార్పొరేషన్

39-CHAMPA GULLY, M. J. MARKET, BOMBAY-2 TELE : 311782

C.P. ADS

'కొఠారి కమిషన్ సిఫారసులు వెంటనే అమలు జరపాలి'

కేంద్రవిద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌కు రాష్ట్ర ఉపాధ్యాయ ప్రతినిధివర్గం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌ను కలుసుకుని రాష్ట్రంలో విద్యారంగాన్ని, ఉపాధ్యాయులను ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలను చర్చించారు.

దేశంలోని విద్యారంగం సమస్యలుకూడా వీరి చర్చలలో ప్రస్తావనకు వచ్చినవి.

20 మంది సభ్యులుగల ఈ ప్రతినిధివర్గానికి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం నాయకత్వం వహించారు.

ఈ ప్రతినిధివర్గం కేంద్ర విద్యామంత్రికి ఒక మెమొరాండం సమర్పించింది.

గత జూలైలో భారతప్రభుత్వం ప్రకటించిన జాతీయ విద్యావిధానంపట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హర్షం తెలుపుతున్నదని, జాతీయ విద్యావిధాన తీర్మానాన్ని అమలుపరచడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు హృదయపూర్వకంగా బలపరుస్తుందని పై మెమొరాండంలో హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోను, దేశంలోను ప్రాథమిక, సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయులలో నిరాశ, అసంతృప్తి నెలకొనడానికి కొఠారి కమిషన్ సిఫారసులను, చేతన స్కేళ్లను అమలుపరచకపోవడమే కారణమని తెలిపారు.

కేంద్రప్రభుత్వోద్యోగులలో సమంగా డి.ఏ రేట్లు అదనంగా ఇస్తూ కొఠారి కమిషన్ సూచించిన చేతన స్కేళ్లను వెంటనే అమలు జరపాలని, ఇందు నిమిత్తము కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వానికి తగిన నిధులు కేటాయించాలని ఈ ప్రతినిధివర్గం కోరింది.

కొఠారి కమిషన్ సూచించిన చేతన స్కేళ్లను చాలా రాష్ట్రాలు సూత్రప్రాయంగా ఆమోదించాయని, బీహారు, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానావంటి కొన్ని రాష్ట్రాలు ఒకేసారిగాగాని లేక దశలవారీగాని వీటిని అమలుపరచాలని నిశ్చయించుకున్నవనీ, మరికొన్ని రాష్ట్రాలవారు నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్నారని, అప్పుడు కొఠారి కమిషన్ చేసిన స్కేళ్లను అమలుపరచాలనే తాను ఆశిస్తున్నానని డాక్టర్ సేన్ ఉపాధ్యాయ ప్రతినిధివర్గంలో చెప్పినట్లు తెలియవచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ హైస్కూళ్లు, హయ్యర్ సెకండరీ స్కూళ్లలో హిందీ పండిట్ ఉద్యోగాలను మంజూరుచేయాలని కూడా వీరు కేంద్ర మంత్రికి విజ్ఞప్తిచేశారు.

ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వం కేంద్రానికి చాలా క్రితమే ప్రతిపాదనలు పంపి ఉన్నదని తెలిపారు.

తాను ఢిల్లీకి తిరిగి వెళ్లగానే ఈ విషయాన్ని తప్పక పరిశీలిస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

విద్యను ఉమ్మడి విషయాల జాబితాలో చేర్చే విషయాన్ని కేంద్రమంత్రి ప్రస్తావించి క్రమబద్ధమైన విద్యావిధానం విషయంలో తాను ఇప్పటికే రాష్ట్రప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్నందున పై సమస్య అవసరం లేదని అన్నారు.

ఈ చర్చల సందర్భంలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, భారత ప్రభుత్వ విద్యాసలహాదారు శ్రీ జె. పి. నాయక్ కూడా హాజరైనారు.

విద్యాప్రమాణాలు మెరుగుపరచడంలో ఉపాధ్యాయులకు ఇతోధికమైన బాధ్యతలు కలిగించాలన్న విషయమై తాము ఇదివరకే నిర్ణయం తీసుకున్నామని ఉపాధ్యాయసంఘం ప్రతినిధివర్గానికి కేంద్రమంత్రి, రాష్ట్ర మంత్రి ప్రభృతులు హామీ యిచ్చారు. ఉపాధ్యాయసంఘాలు సంపన్న ప్రతిపాదనలన్నీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు నచ్చినవని కూడా తెలిపారు.

సమొమొరాండంలో పేర్కొన్న అంశాలను కాక యూనియన్ ప్రతినిధులు మరికొన్ని విషయాలను కూడా చర్చల సందర్భంలో ప్రస్తావించారు.

నిర్బంధ ప్రాథమికవిద్య, హిందీ రాష్ట్రాలలో త్రిభాషా పథకం అమలు, ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలు, విద్యారంగంలో గుణాత్మకమైన మార్పులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, రెండేళ్ళ ఇంటర్మీడియట్ కోర్సు మొదలైనవి ప్రస్తావనకు వచ్చాయి.

జాతీయ విద్యావిధానం సిఫారసువంటిదా, నిధిగా అమలు జరిపేటటువంటిదా అన్న ఒక ప్రశ్నకు కేంద్రమంత్రి డాక్టర్ సేన్ సమాధానమిస్తూ, ఇది సిఫారసు వంటిదేనని, కాని దేశంలో క్రమబద్ధమైన విద్యావిధానం నెలకొనేందుకు అన్ని రాష్ట్రాల విద్యామంత్రులు ఆమోదం తెలిపారని చెప్పారు.

ఈ చర్చలలో శాసనమండలి సభ్యులు శ్రీ పి. వి. రఘువారి కూడా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు బి. శ్రీధర్ (ఉపాధ్యక్షు డు), కృష్ణారెడ్డి, సత్యనారాయణ, పరదరాజులు ప్రభృతులు వున్నారు.

జాతీయ విద్యావిధానం రూపొందించినందుకు ఉపాధ్యాయ ప్రతినిధివర్గ సభ్యులు గౌరవ పురస్సరంగా కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌కు పూలమాలవేసి సత్కరించారు.

చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

ఆకాశవాణి

శుక్రవారం. జనవరి 10

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40. భక్తి రంజని 7.15 గాంధి మార్గము 7.40సర్వ పల్లవి 7.45 స్తుతిమాల 7.55 సూక్తి ముక్తావళి.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణిమండలి 1.40 చిత్రసీమ

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 విజ్ఞాన దీపిక 7.30 చిత్రసీమ 7.45 రసమంజరి 8.00 ఆరాధనోత్సవము 8.45 లలితసంగీతం 9.15 చిత్రసీమ 9.30 త్యాగరాజ ఆరాధనోత్సవము 11.35 జనగణమన.

హైదరాబాద్ బి

(283 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగమ సంగీత 7.00 అంబాదాస్ ఆర్టి

మ. 2.00 శాస్త్రీయ సంగీత 2.20 సుగమసంగీత 2.30 శాస్త్రీయ సంగీత.

సా. 8.00 సినారె కార్యక్రమము 8.30 సుగమసంగీత 9.00 చిత్రతబ్‌సే 10.00 అంబాదాస్ ఆర్టి 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 గాంధి మార్గము 7.40 పి. సూర్యారావు 8.3 హైదరాబాద్‌వార్త

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణిమండలి 1.40 పసిడిపంటలు

సా. 5.30 ఎన్. బాలమురళీకృష్ణ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలిత సంగీతం 6.30 సారంగ 7.15 పంటసీమలు 7.45 రసమంజరి 8.15 పి. సూర్యారావు 9.15 చిత్రతరంగిణి 9.30 త్యాగరాజ ఆరాధనోత్సవము 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 నాద స్వరం 7.30 గాంధి అంజలి 8.00 వాద్య సంగీతం 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవము మ. 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 4.00 త్యాగరాజ ఆరాధనోత్సవము 8.45 త్యాగరాజ ఆరాధనోత్సవము 12.00 జనగణమన.

సైక్లోట్యూనింగ్ ఇండికేటర్ కెండు పరియల్స్ గల 2 బాండ్ ట్యూనింగ్ సౌకర్యం ఇండియాలోనిదే ప్రప్రథమం!



మిగ్-2 ఎక్సయిజు డ్యూటీలో సహా ధర రూ. 195/-

సూపర్ మిగ్-2కి గల ప్రత్యేక సదుపాయాలు

- సైన్ ట్యూనింగ్ ఇండికేటర్ దగ్గర, దూరం—ఏ స్టేషనైనా సరే. తప్పుడు తలిసిపోయి గందరగోళం లేకుండా స్పష్టంగా వినిపిస్తుంది.
- లోపల అమర్చిన డ్యూయల్ ఏరియల్ సిస్టమ్ లోపల పెట్టైట్ రాడ్, 'బూస్' అమర్చి వున్నందువల్ల వగటపూటకూడా అస్పష్టంగా వచ్చే ప్రసారాలు అతి స్పష్టంగా వినవచ్చు.
- అతి సున్నితమైన స్పీకర్ ధ్వని స్పష్టంగానూ, శ్రావ్యంగానూ వినిపిస్తుంది.
- అదునాతనమైన సర్క్యూటరీ ఇంటా, బయటా, ఎప్పుడేనా సరే పిల్లతరగడి లేకుండా పనిచేస్తుంది.

దగ్గరలో వున్న మర్ఫీ డీలర్‌వద్ద మిగ్-2ని నేడే చూడండి

murphy మర్ఫీ గృహానికి ఆనందప్రదాయిని

సౌత్ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు — మె॥ మహమ్మద్ ఇబ్రహీం & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు — బెంగుళూరు — ఎర

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. పుష్య బ. పంచమి

1969 సం. జనవరి 9 గురువారం

గురు: పంచమి: ఉ. 7.50 పుబ్బ :ప.10.32
వర్జ్యం: సా. 5.59 మొదలు 7.38 వరకు.

1969 సం. జనవరి 10 : శుక్రవారం
శుక్ర: షష్ఠి: ప. 8.9, ఉత్తర: ప.11.22
వర్జ్యం : సా. 7.51 మొదలు 9.28 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. పుష్య బ. పంచమి
గురువారం

పాకిస్తాన్ ప్రతిపక్షాలు

—:o:—

పాకిస్తాన్‌లో ఇప్పుడు రెండు రకాల ప్రతిపక్షాలు స్పష్టంగా రూపుకడుతున్నాయి. ఒకటి కొన్ని మితవాదపక్షాలు కలసి ఒక ఐక్య సంఘటనగా ఏర్పడ్డాయి. బహుశా ఈ ఫ్రంట్‌కు ఏర్ మార్షల్ అర్జన్‌ఖాన్ నాయకులు కావచ్చు. రెండవది శ్రీ భుట్టో పక్షం. దీనిని పీపుల్స్ పార్టీ అంటున్నారు. ఇది ఒక తరహా వామపక్షం. పాకిస్తాన్‌లోని వామపక్ష వర్గాలన్నీ ఈ పక్షం చాటునకు చేరవచ్చు.

ఇట్లా ఇప్పుడు పాకిస్తాన్‌లో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రెండురకాల ప్రతిపక్షాలను ఎదుర్కోవలసి వస్తున్నది.

ఇప్పటికి కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనే ఒకరకం రాజకీయ ధర్మం చెల్లుబడి అవుతున్నది. ఇందులో ప్రత్యక్షపు ఎన్నికలు ఉండేవి. ఎక్కడో పద్దతి ఎన్నికలద్వారా అధ్యక్షుడు ఎదవికి ఎన్నిక జరుగుతుంది. మన దేశంలో పంచాయతీ సమితులు ఏర్పడ్డట్లు—ఇప్పుడు ప్రతిపక్షాల వారు పూర్తి ప్రజాస్వామ్యం కావాలంటున్నారు. వయోజన ఓటింగ్ పద్ధతిని ఎన్నికలు జరగాలని కూడా కోరుతున్నారు. ఇంకా ఈప్రతిపక్షాలు రెండూ, రెండు విధాలైన అనుసరించాలని అనుకొంటున్నట్లు తోస్తున్నది. ఫ్రంట్‌గా ఏర్పడుతున్న ప్రతిపక్షాలు పిచ్చే సంవత్సరం అధ్యక్షుడవదికి జరుగనున్న ఎన్నికలను బహిష్కరించాలని నిశ్చయించుకున్నాయి. అంతేగాక సంస్కరణలకోసం ప్రత్యక్షపద్ధతిని పూనుకోవాలని కూడా నిశ్చయించుకున్నాయి. శ్రీ భుట్టో పక్షం వారు ఆయన్ను అధ్యక్షుడు ఎదవికి అభ్యర్థిగా నిలుపుతామంటున్నారు. అయితే ఈ ఫ్రంట్ ఏనుక ఉద్యమాన్ని దేని అయినా ప్రారంభిస్తే అందులో చేరడానికి కూడా ఈ పీపుల్స్ పార్టీ నిశ్చయించుకోవచ్చునని తెలుస్తున్నది. అంటే పీపుల్స్ పార్టీకి ఎన్నికలలో పాల్గొనడం అయిష్టం కాదు; అటు ఉద్యమమూ అయిష్టం కాదు. ఇట్లా ఈ ప్రతిపక్షాలు రూపుకడుతున్నాయి.

అయితే ఈ ప్రతిపక్షాలు ఇట్లా రూపుకట్టినా ఇందు మూలంగా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ యొక్క ఆధిపత్యానికి రాగల ప్రమాదం ఏమైనా ఉన్నదా అంటే అది చింత్యం. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఏలుబడిలో పాకిస్తాన్ అభివృద్ధి పొందింది. పాకిస్తాన్‌లో ఇంకా బీదతనం ఉన్నదని, ఆర్థికమైన అంతరాలు ఉన్నాయని, వాదించే వారు ఉన్నారు. మరి ఇవి ఏ దేశంలో లేవు? ప్రపంచంలో కెల్లా అద్యమైన దేశాలని చెప్పదగిన దేశాలలో కూడా — ఆఖరికి కమ్యూనిస్టు దేశాలతో సహా — అన్ని దేశాలలోను ఉన్నాయి అందు వల్ల ఆ శ్రీ అయూబ్‌ఖాన్‌కు పెద్దగా ప్రమాదకరమైన విషయం కాదు

ప్రమాదం ఎక్కడ ఉన్నది అంటే పాకిస్తాన్‌ను వ్యవస్థీకరించడంలో శ్రీ అయూబ్‌ఖాన్ అవాసనికి మైన పద్ధతిని అనుసరించారు. ఎక్కువు పాకిస్తాన్‌ను అంతా ఒక్కటి చేయడం; వేఎక్కువ పాకిస్తాన్‌లో ఉన్న ఆరు వేరు రాష్ట్రాల స్థితిని తొలగించడం, తూర్పు, ఎక్కువ పాకిస్తాన్‌లను సమాన స్థాయిలో పెట్టుకోవడం మొదలైన పనులలో ఆ అవాసనికధోరణి ప్రబలంగా కనిపిస్తూ వచ్చింది. ఈ పనులు జరిగి, ఒక దశాబ్దం గడిచినా, ఆయన స్థాపించిన ఆ నూతనవ్యవస్థకు రూపు కుదురు లేదు ఇప్పుడు రాష్ట్రాల వేర్పాటు ధోరణులు తలఎత్తుతున్నాయి. ప్రజాస్వామ్యం పేర ఒకవిధమైన నిరంకుశత్వాన్ని అమలులోకి తెచ్చి ఏలుబడి సాగించినా, ఆ అంతరాలు, ఆ అభిలాషలు, అభినివేశాలు సర్దుమణగ లేదు. ఇది ఇప్పుడు ప్రతిపక్షాలచేత పెద్ద ఆయుధంగా వినియోగం చేయబడుతున్నది.

పాకిస్తాన్‌తో వచ్చిన ఇంకో విషయం ఏమంటే అప్పట రాజకీయ స్థిరత్వం ఈటూ ఏర్పరాధించబడిందని, అంతా అనడం చేత, అధ్యక్షుడుఅయూబ్‌ఖాన్ కూడా అట్లాగే అనుకోవటమూ వచ్చిన ధోరణి గోచరిస్తుంది. కాని ఇప్పుడు ఏర్పడ్డ పరిస్థితిని చూస్తే అది నిజం కాదని తోస్తుంది. ఈ రాజకీయ స్థిరత్వం అంటూ ఉన్నట్లు కనిపించిన పరిస్థితిలో పాకిస్తాన్‌లో ఒక విధమైన నూతన నాయకత్వం ఆవిర్భవించింది. ఇది మంచి విషయమే అని చెప్పవలసి ఉంటుంది. అయితే ఈ నాయకత్వం ఇంతవరకు ఉన్న పైపై రాజకీయ స్థిరత్వాన్ని ఒక విధమైన అలజడిపాలు చేసే విధంగా ఏర్పడ్డంలో శ్రీ అయూబ్‌ఖాన్ ఆధిపత్యానికి ఒక చిన్న కష్టం ఏర్పడ్డట్లయింది.

శ్రీ అయూబ్‌ఖాన్ ప్రతిబంతుడైన రాజకీయవేత్తయే గాని, దేశంలో ప్రాదుర్భావం చెందుతున్న రాజకీయ ధోరణులను ఆయన గట్టిగా పసికట్టలేక పోయారనే చెప్పవలసి ఉంటుంది. యువజనం ఆయన దిక్కుకు మొగ్గకపోవడం ఇప్పుడు దమనించవలసిన విషయం. ఆయన పాదించిన రాజకీయ స్థిరత్వం గాని, ఈ 10 సంవత్సరాల అభివృద్ధి గాని యువజనంలో స్థిమితత్వాన్ని సాధించలేక పోయింది. ఇందుకు కొన్ని కారణాలు చెప్పవచ్చు. పాకిస్తాన్ ఏర్పడిన అనంతరం ఈ 20_21 సంవత్సరాలు ఏవి సమస్యలో, ఇప్పుడూ అవే ఆ దేశంలో సమస్యలుగా ఉన్నాయి. విచిత్రం ఏమంటే అవే ఆ దేశానికి ఏకైక సమస్యల వంటివి అయిపోయాయి.

ఫెర్నాండెజ్‌పై ఎన్నికి దావా

సుప్రీంకోర్టులో దఫ్తారీ వాదం

న్యూఢిల్లీ, జనవరి 8 : శ్రీ జార్జి ఫెర్నాండెజుకు ఎన్నికల ఏజంటుగా శ్రీ సి. కె. ఆత్రే అవినీతి చర్యలను అవలంబించారని, ఇవి ఫెర్నాండెజు అంగీకారంతోనే జరిగిందని శ్రీ ఎస్. కె. పాటిల్ తరఫున న్యాయవాది శ్రీ సి. కె. దఫ్తారీ నిన్న సుప్రీం కోర్టు ముందు వాదించారు.

బొంబాయి దక్షిణ పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి ఫెర్నాండెజు ఎన్నికను సవాలు చేస్తూ సాయంత ఎస్. బాలకృష్ణ దాఖలుచేసిన ఎన్నికల పిటిషన్‌ను కొట్టివేస్తూ బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పునకై పాటిల్ సుప్రీం కోర్టులో అప్పీలు చేశారు.

శ్రీ దఫ్తారీ తన వాదంలో, ఫెర్నాండెజును బలపరచిన సంపూర్ణ మహారాష్ట్ర సమితి అధ్యక్షుడు, శ్రీ ఆత్రే, ఫెర్నాండెజులు సంయుక్తంగా ఎన్నికల ప్రచారం సాగించారని, ఒకే వేదికపై బహిరంగ సభలో ప్రసంగించారని అన్నారు. ఆత్రే 'మరాఠా' దిన పత్రికలో బహిరంగంగా పాటిల్‌పై దుష్ప్రచారం సాగించారని దఫ్తారీ అన్నారు.

సంపూర్ణ మహారాష్ట్ర సమితి సమావేశాలకు ఫెర్నాండెజు, ఆత్రేలు ఇద్దరూ హాజరయ్యారని దఫ్తారీ అన్నారు.

మరాఠా పత్రిక సమితి ఆధ్వర్యంలో నున్నదా ? ఒకవ్యక్తి చేతిలోనా ? అని ఫెర్నాండెజు తరఫున న్యాయవాది శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి ప్రశ్నించారు.

శ్రీ దఫ్తారీ మాట్లాడుతూ మరాఠా పత్రిక సమితి అధికార పత్రికగా భావింపబడుతోందని, ఈ పత్రికను తాను స్వీకరించినవిషయం సాక్ష్యంలో ఫెర్నాండెజు అంగీకరించారన్నారు. సమితి ఎన్నికలకు నిజబెట్టిన అభ్యర్థుల పేర్లను ఈ పత్రిక ప్రతిరోజు ప్రచురించిందని ఆయన చెప్పారు.

మరాఠా పత్రిక తనకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం చేస్తున్నట్లు శ్రీ పాటిల్ తన సాక్ష్యంలో పేర్కొన్నారని కూడా ఆయన అన్నారు.

పిరో బొంబాయి కార్మిక సంఘ పత్రిక 1967 జనవరి సంచికలో మొదటి పేజీలో ఫెర్నాండెజుతో ఇంటర్వ్యూను, ప్రకటన ఆత్రే సందేశాన్ని ప్రచురించిందని ఆయన చెప్పారు.

కోర్టులో బుజువు కాని పత్రికాంశాలపై ఆధారపడి దఫ్తారీ వాదిస్తున్నారని శ్రీ చారి అన్నారు.

తాను యూనియన్ అధ్యక్షుడైనప్పటికీ, బొంబాయి కార్మిక సంఘం పత్రిక ప్రచురణ కర్త, ముద్రాపకుడు, సంపాదకుడు ఎవరో తనకు తెలియదని శ్రీ ఫెర్నాండెజు చేసిన ప్రకటనను దఫ్తారీ సవాలు చేశారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్ల మాట్లాడుతూ, ఫెర్నాండెజును అనిత్య వాదిగా మీరు చెప్పవచ్చునని కాని మీకు ఉదహరిస్తున్న పత్రాలుబుజువు కాలేదన్నది శ్రీ చారి వాదమని దఫ్తారీతో అన్నారు.

శ్రీ దఫ్తారీ బదులు చెబుతూ పరిస్థితుల సాక్ష్యాన్ని తాను ప్రస్తావిస్తున్నానని, ఇందుకు అవకాశం ఉందా ? లేదా ? అన్న విషయం పరిశీలించాలన్నారు.

వానిని పరిష్కరించలేక అనే పెద్ద అతిబంధకంగా తయారైన స్థితి దేశంలో భావైక్యతా సాధనకు చేరు పనుస్యా లేకపోయిన స్థితి ఏర్పడినప్పుడు కొత్త తరానికి చెందిన యువజనం విసిగిపోయి నూతన మార్గాలను అన్వేషించడం సహజమై ఏర్పడింది.

ఇది అంతా నిజమే అనుకొన్నా ఈ ప్రతిపక్షాలకు పట్టణ ప్రాంతాలుదాటి, పల్లెపట్టుల్లో అసలు జనంమీదఉన్న పలుకుబడి ఏమిటన్నది కూడా ఇప్పుడు పరిశీలించవలసిఉంది. ఇంతవరకు పాకిస్తాన్‌లో ఎడిచిన అయూబ్ వ్యతిరేకోద్యమం అంతా పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉన్న విషయాన్ని ఇప్పట విస్మరించరాదు వారి అయూబ్ హయాములో పాకిస్తాన్‌లో వ్యవసాయరంగంలో విప్లవం సాధించి పలసినట్లు అంతా అంగీకరిస్తున్నారు. రైతులకు పరపతి సౌకర్యాల కల్పనలో సుస్థిరం వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టేవారికి అందుకు అవసరమైన సౌకర్యాలను చేకూర్చటంలో ఆయన కృతకృత్యుడైనట్లు చెప్పబడుతున్నది. ఇందుకు తగినట్లుగానే ఈ ప్రతిపక్షాలు పల్లెలలోనికి, గ్రామీణ ప్రజలలోనికి చొచ్చుకలిగిన జాడ కనిపించడం లేదు. ఇప్పుడే ప్రతిపక్షాల బలహీనత, శ్రీ అయూబ్‌ఖాన్ బలం ఉన్నాయి ఇదిఇట్లా ఉన్నంతవరకు ఈ అయూబ్‌ఖానీను ఈ ప్రతిపక్షాలు దీకాకు మాత్రం పెట్టగలవు గాని అంతకుమించి ప్రమాదాన్ని ఆయన ఏలుబడికి తెచ్చిపెట్టడానికి సమర్థాలు కాజాలవని అనిపిస్తుంది.

సింహావలోకనం:

భారత్ ఇరాన్ సంబంధాలు

ఇప్పుడు భారతదేశం సంక్షోభశక్తి మహోత్సాహంతో తొలికిసలాడుతున్నది. ఇరవై ఒక్క సంవత్సరాల క్రిందట ఎర్రకోట మీద త్రివర్ణ పతాకం ఎగురవేయబడిన అనంతరం ఇప్పుడు ఈ సంవత్సరంలో అనేక నుంది ప్రసిద్ధ పురుషులకు భారతదేశం ఆతిథ్యం ఇచ్చింది. వీరి అందరిలోను ఇరాన్ చక్రవర్తికి ఇచ్చిన ఆతిథ్యం చిన్న మిగిలినటువంటిది. ముఖ్యంగా ఒక్క విషయంలో విశిష్టమైంది. భారతదేశంతో విరోధం నెరపుతున్న ఒక ఇరుగుపొరుగుదేశంతో అత్యంతమ మైత్రం కల్గిపుండి, అటువంటి స్నేహభావం ఆ దేశంపట్ల తనకు పున్నదని స్పష్టంగా చెప్పుకోతగ్గిన ఒక ప్రసిద్ధ వ్యక్తికి అరమరికలు లేకుండా ఆతిథ్యం ఇవ్వడం, స్వాగతి ఆచరించడం మొదలైన పనులన్నీ ఇప్పుడు ఇక్కడ ఇరాన్ చక్రవర్తి విషయంలో భారతదేశం ఆచరించగల్గింది. ఎట్టచేలకు "తృతీయ కక్ష్య" దేశాలపట్ల మన విధానం వాస్తవ పద్ధతిలో పడుతున్నది.

భారతదేశానికి ఇరాన్ చక్రవర్తి రావడం ఇది రెండవసారి. 1956 లో ఒకసారి వచ్చారు. ఇరాన్‌లో తన అధికారాన్ని నిల్చ్రద్రొక్కుకొని, రాదరికాన్ని ఆయన బలపరచుకొని అప్పటికి మూడేళ్లు అయింది. ఆతర్వాత 1959 లో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇరాన్‌కు వెళ్లారు. 1963 లో అప్పుడు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఇరాన్‌లో పర్యటించారు. అయితే 1965 లో భారత ఉపఖండంలో జరిగివున్న సంఘర్షణ అనంతరం ఇరాన్, భారతదేశాలమధ్య మనస్పర్థలు చెలరేగుతూ వచ్చాయి. అటువంటి పరిస్థితి ఏర్పడిన అనంతరం ఇరాన్ చక్రవర్తి భారతదేశం రావడం ఇదే మొదటిసారి.

ఇరాన్ చక్రవర్తియొక్క లూ భారతదేశం పర్యటనకు ఉభయత్రా చాలా జాగ్రత్తగా ప్రయత్నాలు జరిగాయి. 1967 ఏప్రిల్ లో శ్రీ చాగ్లా ఇరాన్‌కు వెళ్లివచ్చారు. ఒకసారి మలేషియానుంచి ఇరాన్‌కు తిరిగి పోతూవున్నప్పుడు ఇరాన్ చక్రవర్తి పాలం విమానాశ్రయంలో ఒక గంటసేపు ఆగి, రాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్‌తో, ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీతో మాట్లాడి మరీ వెళ్లారు. అది ఆయన ఔదార్యానికి గుర్తుగా నిల్చిపోయింది. ఆతర్వాత భారతదేశం నాయకులు అనేకమంది ఇరాన్‌కు వెళ్లివచ్చారు. గత జులైలో ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఇరాన్‌కు వెళ్లిరావడం ఈ ప్రయత్నాలలో మరో విశేషం.

ఈ రాకలు, పోకలు, గురించి ఇప్పుడు వెనక్కు తిరిగి ఆలోచిస్తే, ఇది అంతా గూడా ఒక ప్రత్యేకమైన ఉద్దేశంతో జరిగినట్లు స్పష్టం అవుతుంది. అటు ఇరాన్‌కు, ఇటు భారతదేశానికి గూడా తమ విదేశాంగ విధానపరమైన లక్ష్యాలను విస్తృతం చేసుకోవలసిన అవసరం కన్పించింది. ప్రపంచం ఏమో పూర్వంలాగా లేదు. మారిపోతోంది. అందుకు అనుగుణంగా దేశాల విధానాలు గూడా మారవలసిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు భారతదేశం ఇరాన్‌లు పున్నాయంటే, స్నేహితులకోసం అన్వేషించడం, స్నేహం కట్టుకొనడము ఇరాన్ చక్రవర్తికి తేలిక అయినట్లు, భారత ప్రధాన మంత్రికాదు. ఆయన అక్కడ తన యింటికి ఏక్కిక యజమాని. శ్రీమతి గాంధి అంటే, ఆమె ఇక్కడ తన యింటిలో శ్రీయుతులు సోంధి, బార్జి, ఫెర్నాండెజ్‌లవంటి వివిధ కుటుంబ తాకిడిని తట్టుకోవలసివుంది. ఆ క్రిందటివారంలో ఈ ఇద్దరున్నూ భారతదేశం మేకింగ్‌పట్ల — అదేశం తన సాంస్కృతిక విప్లవ దశావిశేషాలలో భారతదేశంపట్ల ప్రదర్శించివున్న అశిష్ట ప్రవర్తనతో సమానమైన అశిష్ట ప్రవర్తనే ప్రదర్శించాలని గట్టిగా కోరివున్నారు. అందువల్ల ఇప్పుడు శ్రీమతి గాంధి ఇట్లా ఉత్సాహశక్తిని అందిపుచ్చుకొని, ఇరాన్ చక్రవర్తికి అందమైన స్వాగత సత్కారాలు నడిపించారు అంటే, అందుకు ఆమెను అభినందించవలసివుంది.

* * *

ఇరాన్ విస్తృత దేశం. వైశాల్యం విషయంలో భారతదేశంలో ఇరవయ్యో వంతు. మధ్య ప్రాచ్యంలో వెలతేగుతున్న అల్లకల్లోలంలో ఆ దేశం ఏకాకియై, వంటియై, ఏకత్రంగా నిలబడివుంది. ఇరాన్‌లో షియా ధర్మం చెల్లుతూ వుంటుంది. బాతిచేత ఇరానీలు అరబ్బులుకారు. ఈ రెండు కారణాలు ఆ దేశాన్ని తక్కిన మధ్యప్రాచ్యంనుంచి వేరు చేసి పుంచుతున్నాయి. ఇంతకాలంలో ఇరాన్ చక్రవర్తి అద్భుత నయనీతిత్వంద్వారా తన దేశానికి ఎటువంటి ప్రమాదము రాకుండా ఇరాన్ చక్రవర్తి చూచుకుంటూ వస్తున్నారు. ఆయన ఆ సమయోచిత్వ దక్షతను చూచి భారతదేశం నేర్చుకోవలసిన విషయాలు అనేకం ఉన్నాయి.

సోవియట్ యూనియన్‌లో ఇరాన్ యొక్క సంబంధాలే తీసుకు చూద్దాము. చరిత్రనుబట్టిచూస్తే ఆ రెండు దేశాలకు పడవలసిన కారణం ఏమీ కన్పించదు. ఆరెండు దేశాలమధ్యను ఎంతటి వైమనస్యం పెరిగి దానికైనా ఆ చరిత్రలో ఆధారాలు ఉన్నాయి. జాతిరీత్యా, జాతిరీత్యాదూస్తే, ఇరాన్‌కు చెందవలసిన ప్రాంతాలు అనేకం సోవియట్ రష్యా అదీనంలో వున్నాయి. రెండో ప్రపంచ యుద్ధకాలం అప్పుడు గూడా ఇరాన్ ప్రాంతాలు అనేకం సోవియట్ రష్యా ఆధ్రమణలో వుండి వున్నాయి. ఇంతకంటే ఘోరం ఇంకోటి వుంది. ఆ యుద్ధం తర్వాత సోవియట్ సేనలు ఇరాన్ ప్రాంతాలనుంచి వైదొలగి పోతూ అప్పుడు కమ్యూనిస్టు కుంపటిని ఆంటించిపోయినాయి. ఇరాన్‌కు పశ్చిమరాష్ట్రం అజర్ బైజాన్‌లోని కుర్దులు ఎదురు తిరిగారు. స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు. అట్లా ఆకాలంలో అప్పుడు కమ్యూనిస్టు నిద్రపోకుండుటకు అట్లా మండిపోయింది.

ఇప్పుడు— ఇప్పుడ్లిటి రోజున గూడా— తూర్పు ఐరోపాలో ఎక్కడో స్థానరం కొనివున్న రెండు ట్రాన్స్‌మిటర్లద్వారా ఇరాన్ చక్రవర్తి మీద అతి ఘోరమైన ప్రచారం సాగింపబడుతూనే వుంది. శ్రీమతి గాంధిని గురించి, ఆమె సహచరులను గురించి, పెకింగ్ రేడియో సాగిస్తూ వున్న ప్రచారం ఎంత ఘోరంగా వుంటుందో, ఆ ట్రాన్స్‌మిటర్లు ఇరాన్ రాజమీద సాగించే ప్రచారం అంత కన్నా ఘోరంగా వుంటూవుంది. అయినా ఇరాన్ చక్రవర్తి రష్యాతో సంబంధాలు అభివృద్ధి పరచుకుంటూవస్తున్నారు. ముఖ్యంగా 1962 నుంచి ఈ సంబంధాలు మంచి గాడిలో పడుతూ వస్తున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధంలో ఆటవిడుపు ప్రారంభం కావడమే మొదలు ఇరాన్‌రాజు ఈ విషయంలో తన రాజనీతి ప్రసరింపజేయడం మొదలు పెట్టారు. 1967 పచ్చేసరికి ఇరాన్‌కు రష్యా ఆయుధాలసరఫరాకు అంగీకరించింది. ఒప్పందం వ్రాసుకుంది. ఆ ఒప్పందం విలువ 11 కోట్ల డాలర్లు. అంతకు ముందు ఇరాన్‌కు, రష్యాకు ఇంకో ఒప్పందం కుదిరింది. అది సహజ ఇంధన వాయువుకు సంబంధించింది. ఇరాన్‌లో ఈ ఇంధనవాయువు విస్తారమైన పరిమాణంలో ఉత్పత్తి అవుతున్నది. దానిని కొనడానికి రష్యా అంగీకరించింది. అంతే. ఒప్పందంమీద సంతకాలు జరిగాయి. దీనితో ఇరాన్‌కు పెద్దగా కనిపిస్తున్నది. ఇప్పటివారు ఇరాన్‌లో పెద్ద ఉక్కుకర్మాగారం కట్టి ఇస్తానంది. ఇంకా అనేక కర్మాగారాలకు సరఫరాని సమకూరుస్తానంది. కూరుస్తున్నది. ఇవి అన్నీ అప్పటా—ఇరాన్‌లో ప్రభుత్వరంగంలో నిర్మాణం అవుతున్నాయి.

శ్రీ దిలీప్ ముఖర్జీ

ఈ పరిస్థితి ఇట్లా సాగిపోతూ వుండగా చెకోస్లావాకియాపై సోవియట్ రష్యా విరుచుకు పడటం సంభవించింది. ఇరాన్‌లో కొందరికి అప్పుడు నిజంగా చాలా భయం కల్గింది. 1921 లో, 1927 లో ఇరాన్‌కు రష్యాకు మధ్య కొన్ని ఒప్పందాలు జరిగి వున్నాయి. ఆ ఒప్పందాల ప్రకారం రష్యాకుగనుకు ఏవున్నా ప్రమాదం సంభవిస్తే, ఇరాన్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకోగల అధికారం రష్యాకు వుంది. రష్యా ఆ అధికారం తనకు వున్నదంటున్నది. ఇది నిజంగా భయపడవలసిన విషయమే. అయితే ఇరాన్ చక్రవర్తి మాత్రం ఇటువంటి విషయాలు మనస్సులో పెట్టుకొని తల్లడిల్లిపోతూ కూర్చోలేదు. ఇక ఉదంతం తర్వాత ఆయన రష్యాకువెళ్లి పర్యటించి వచ్చారు. అట్లా వెళ్ళివచ్చిన మొదటి కమ్యూనిస్టేతర రాజ్యాధినేత ఆయన అప్పటికి ఒక్కరే.

రష్యాను గురించి భయపడకపోవడానికి ఇరాన్ చక్రవర్తికి కొండంతకారణం వుంది. అమెరికాతో ఆయనకు వున్న స్నేహానుబంధం ఇరాన్‌కు సర్వతోభద్రమైన రక్షణగా ఒక గూడి వుంది. రష్యాలో ఆయుధాల సరఫరాకు సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చుకున్న వెంటనే, అమెరికాతో యుద్ధ విమానాల సప్లయికి సంబంధించి ఇంకో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం విలువ 10 కోట్ల డాలర్లు. దీని క్రింద అమెరికావారు ఇరాన్‌కు రెండు స్క్వాడ్రన్‌ల "ఫాంటమ్" విమానాలను సప్లయి చేస్తున్నారు. ఇటువంటి విమానాలు అమెరికా నుంచి ప్రపంచంలో అన్నిరాజ్యాలకు లభ్యం కావు. ఒక్క బ్రిటన్‌కు, ఒక పశ్చిమ జర్మనీకి మాత్రమే వీనిని ఇంతవరకు అమెరికా ఇస్తూ వుంది. ఇప్పుడు ఇరాన్‌కు ఇస్తున్నది.

ఇరాన్ చక్రవర్తి కాలక్షేపాన్ని గట్టిగా పరీక్షించి అర్థంచేసుకోగల వ్యక్తి, రష్యా వున్నదంటే, ఆ దేశం తన అధికార ప్రాబల్యం మండలంలోని రాజ్యాల విషయంలో దేనిని, ఇతర రాజ్యాల విషయంలో బోర్వాలా [illegible] ఆయన స్పష్టంగా గ్రహించాడు. [illegible]లికి రష్యా రావడం అంటే అమెరికాలో ప్రత్యక్షంగా తనదాను తెచ్చుకోవడమే అవుతుంది. అందుకు ఇటు అమెరికాగాని, అటు రష్యాగాని ఇష్టపడవు. అటువంటి స్థితిని ఆ అగ్రతమరాజ్యాలు రెండూ గూడా వాంఛించడంలేదు. అందువల్ల జెకోస్లావేకియా సంగతిని గురించి ఎవరు కొంత గూడార్థంతో ప్రవర్తించినా — అయ్యో! అది తూర్పు ఐరోపా. ఇది కాదు.! అని ఇరాన్‌వారు అనగల్గుతున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే ఇరాన్, రష్యాల మధ్య సంబంధాలు కార్యకారిత్వ పద్ధతి అనుసరణంగా పెరుగుతున్నాయి. అక్కడ ఇచ్చుకొనడం, పుచ్చుకొనడం పద్ధతి అయింది. అసమ్మతులు పోలేదు. వుంది. ఇటీవల టెహ్రాన్‌లో ఇరాన్ విదేశాంగశాఖ సీనియర్ అధికారి ఒకరు ఇట్లా అన్నారు: "ఉత్తరాన్నుంచి ప్రమాదం కొంత పరిహరిల్లింది. అంతే. పూర్తిగా రహితం కాలేదు."

ఇప్పుడు ఇరాన్‌లో సోవియట్ రష్యా ఎక్కువ మిల్లు నిర్మిస్తుందన్నా, ఇంకా ఇతర వైమానిక కర్మాగారాలను నిర్మించి పెడుతుందన్నా, రష్యన్‌లు చాలామంది ఇరాన్‌లోనికి వచ్చి పడతారు. ఇది ఇరాన్‌లో అందరికీ సంతోషదాయకం అయిన విషయం కాదు. ఇరాన్ నుంచి శిక్షణకోసం సాంకేతికులను రష్యాకు పెద్ద ఎత్తున పంపడం అన్న ప్రశ్న ఉక్కడ లేదు. అటువంటివని చేయవలసి వస్తే, శిక్షణకోసం తన జనాన్ని ఇరాన్ భారత దేశానికన్నా పంపుతుందిగాని రష్యాకు పంపదు. (ఇప్పుడు ఇరాన్ చక్రవర్తి సెంట్రల్ పూర్ సందర్శనంలో ఇదు అర్థం లేక పోలేదు.)

* * *

సోవియట్ రష్యా పుష్టపడంటే అదో పెద్ద రాజ్యం. అటువంటి రాజ్యంతో అటువంటి పొరుగువాడు ఇరాన్ ప్రత్యేకమైన ఉద్దేశంతో జరిగినట్లు ఎక్కడ పుట్టుకొచ్చినా, ఇదేనంతో నిర్మాణకోసక అప్పుడు. ఇటువంటి పరిస్థితి ఆ ఉభయత్రా సిద్ధమైన పుష్టప్పుడు, 1965 లో ప్రారంభం అయిన పిడిపాటుదోరణిని అదుపులో పెట్టడము, అరికట్టడము కష్టమైన విషయం ఏమీకాదు. ఈ రెండు దేశాలమధ్యను స్వప్రయోజనాల విషయంలో సంఘర్షణ ఏమీలేదు. పైగా ఉభయదేశ పరస్పర సహకారానికి అధికమైన అవకాశంవుంది. ముఖ్యంగా ఆర్థికరంగంలో ఇప్పట ఒక్కటంటే ఒక్కటే ప్రతిబంధకంగావుంది. అది భారత—పాకిస్తాన్‌లమధ్య తగాదా.

పాకిస్తాన్‌ను ఇరాన్ ఏదోపూసుకువస్తున్నదనుకొనడం తప్పు. కొంతకాలంక్రింద ఇరాన్ చక్రవర్తి ఇస్లామాబాదుకు వెళ్లినమాట, అక్కడ ఆయూబ్‌ఖాన్‌తో, టర్కీ ప్రధాన మంత్రి దామిరెల్‌తో సంతనాలు జరిపిన మాట నిజమే. కాని అది పెద్దగా విశేషమైన విషయంగాని, గ్రంథికి విషయంగాని కాదు. ఆ సమావేశంలో ఆయూబ్‌ఖాన్ కాశ్మీర్‌పాటం పెట్టారు. (లండన్‌కు వెళ్ళివుంటే, కామన్ వెల్త్ సమావేశంలోను ఆయన ఆ పాటం పెట్టివుండేవాడు.) ఇక్కడ ఇస్లామాబాద్‌లో ఆ సమావేశంలో ఆపాటాన్ని ఆయనవల్లించినా, అది అక్కడితోనే సరి. క్రిందటి సంవత్సరం టెహ్రాన్ పత్రికలు—ఇరాన్—టర్కీ— పాకిస్తాన్ బంధుత్వాన్ని గురించి దానికి ఏదో ప్రాంతీయ రక్షణ వ్యూహాన్ని అంటగట్టే సమావేశాలలో కొన్ని వ్రాతలు వ్రాశాయి. ఆ తర్వాత ఖండించాయి. ఆ బంధుత్వంలో రక్షణతాలింపులు పనికిరావని వ్రాశాయి.

ఇంకో దేశంలో సమావేశాలలో పాకిస్తాన్‌తో ఆ దేశంయొక్క సంబంధాల గూడే రాకూడదు. మనకు, ఇరాన్‌కు మధ్య స్నేహం తప్పనిస్థితి అయినప్పుడు, పాకిస్తాన్‌తో సంబంధాలలో జరగవలసిన సర్దుబాట్లు వాటి అంతట అవే జరిగిపోతాయి. ఒక దేశంతో మన సంబంధాలకు ఒక గీటురాయిని పెట్టుకున్నప్పుడు, అక్కడ ఒక్క పాకిస్తాన్‌నే గాక, చైనానుగూడా కలిపి పరిస్థితిని మదింపు చేసుకోవలసివుంటుంది. 1962 లో చైనా దండయాత్ర జరిగినప్పుడు ఇరాన్ మనల్ని 100కి 100 పాళ్లగా సమర్థించింది. ఇప్పుడూ సమర్థిస్తున్నది.

మనమేమో పాకిస్తాన్‌తో గూడా స్నేహాన్ని, సౌహార్దాన్ని కోరుతున్నాము. అప్పుడు ఇరాన్ వంటి దేశాలతో పాకిస్తాన్ స్నేహసంబంధాలను మాని రమం ముఖం ముడుచుకోవలసిన అవసరం ఏమివుంది. వాస్తవికదృష్టిలో పరిస్థితి పరిశీలనం చేసినా, అది పరిపక్వత పద్ధతి కాదనిపిస్తుంది. చైనా దొక్కలో దూరిపోతున్న పాకిస్తాన్‌కు తాను "దేకు" వంటివాణ్ణి అని ఇరాన్ చక్రవర్తి అంటున్నారు. అది పట్టిమాటకాదు. అది నిజం. అందుకే ఆయన పాకిస్తాన్‌కు నేస్తం అయి కూడా, భారతదేశానికి మిత్రుడు అవుతున్నాడు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో.)

* లేఖలు *

ఒంగోలు మున్సిపల్ ఘోషా హాస్పిటల్

ఆర్యా,

ఒంగోలుమునిసిపాలిటీవారు ఒక ఆయుర్వేద ఆస్పత్రిని, ఒక ఘోషా ఆస్పత్రిని చాలాకాలం నుంచి నడుపుతున్నారు. ఘోషా ఆస్పత్రికి పెరగపూడి ఎండోమెంటు గ్రాంటుకూడా వస్తున్నది. ఆ ఆస్పత్రి స్త్రీలకు, శిశువులకు చాలా ప్రయోజనక

కిరసనాయిలులో స్వయంసమృద్ధి

ఈ ఏడాది జులై నుంచి మన దేశానికి దిగుమతుల అవసరం వుండదని వెల్లడి

మద్రాసు, జనవరి 8

ఈ ఏడాది జూలై తర్వాత భారతదేశం ఏ యేటికాయేడు కిరసనాయిలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ శ్రీ ఎమ్. ఎన్. కాశ్యప్ చెప్పారు.

జనవరి జూన్‌ల మధ్యకాలంలో 270 వేల టన్నుల కిరసనాయిలు ఉత్పత్తి దిగుమతి చేస్తామనీ ఆటు తర్వాత దిగుమతి వుండదనీ ఆయన వివరించారు.

పోయినేడాది బారల్ 5 లక్షల టన్నుల కిరసనాయిలు దిగుమతి చేసుకున్నది. మేలో మద్రాసు రీఫైనరీ పని ప్రారంభమైనాక మనకి కావాల్సిన కిరసనాయిలు లభ్యం కాగలదు. ఢిల్లీనుంచి మద్రాసు రీఫైనరీ మానేజింగ్ డైరెక్టర్‌ను కలుసుకునే నిమిత్తం శ్రీ కాశ్యప్ నిన్నటిరోజు వచ్చారు.

ప్రస్తుతం బారల్ 30 లక్షల టన్నుల కిరసనాయిలు ఉత్పత్తి చేస్తున్నది. విమానాల టర్బైన్ ఇంధనం విషయంలో బారల్ తన అవసరాలమేరకు ఉత్పత్తి చేస్తున్నది అని శ్రీ కపుల్‌జిత్ (జ. ఎ. సి. మానేజింగ్ డైరెక్టరు) ప్రకటించారు.

—:o:—

వ్యవసాయానికి ట్రాక్టరు అనివార్యం

సీయట్ డిప్యూటి డైరెక్టర్ వివరణ

విజయవాడ, జనవరి 8: దేశం స్వయం సమృద్ధిగా వుంటేగాని వ్యక్తిత్వం సాధించుకోలేదని ఆహారరంగంలో స్వయం సమృద్ధిసాధించుకోవాలంటే వ్యవసాయానికి ట్రాక్టర్లు అనివార్యం అని, టైర్లు కూడా లభ్యమైతే గాని ట్రాక్టర్ ప్రయోజనం వుండదని వ్యవసాయ శాఖ హెడ్‌క్వార్టర్స్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామారావు నిన్న రాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

నవభారత అగ్రికల్చరల్ అండ్‌కమర్షియల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన శ్రీ రామారావు యిక్కడ సియట్ ట్రాక్టర్ టైర్లను నలుగురు రైతులకు అందజేయడంద్వారా మార్కెటుకు విడుదల చేశారు.

కార్పొరేషన్ ప్రతినిధి శ్రీ ఎ. రామచంద్రరావు స్వాగతం చెపుతూ ఇప్పటికి మార్కెట్లయిన 500 ట్రాక్టర్లలో మీరాడు నాలుగు వందల ట్రాక్టర్లు టైర్లు లేక వినియోగపడకుండా వున్నాయని తెలియచేశారు. ఆంధ్రలో మొట్టమొదటిసారిగా యిప్పుడు 50 టైర్లు విడుదల చేస్తున్నారని యిని చాలవు కనుక యింకా ఎక్కువగా విడుదల చేయవలసిందిగా కంపెనీవారికి విజ్ఞప్తి చేశారు.

సియట్ టైర్లు ఆప్ ఇండియాలిమిటెడ్ శ్రీ ఆర్. ఎస్. ఆర్. గాంధి ప్రసంగిస్తూ దేశానికి 55 వేల ట్రాక్టరు టైర్లు అవసరమని అంచనా వేయబడిందని ముందు చక్రాల టైర్లు 42 వేలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని అందువల్ల యీ టైర్లలో బ్లాక్ మార్కెటు లేకుండా కంట్రోలు ధరకు ఆ టైర్లన్ను అమ్మవలసిన బాధ్యత డీలర్లపైన వుందని ఆయన హెచ్చరించారు.

శ్రీ గాంధి ఇంగ్లీషు ప్రసంగాన్ని శ్రీ డి. ధర్మారావు తెలుగులో తర్జుమా చేసి వందన సమర్పణ చేశారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు (బందరు) శ్రీ టి.సత్యనారాయణ ప్రసంగిస్తూ ఒక పంట ఉప్పు చోట రెండుపంటలు, రెండు పంటలున్న చోట మూడుపంటలు పండించవలసిన యీ తరుణంలో ట్రాక్టర్లు నాటి టైర్లు అవసరం ఎంతైనా వుందని త్వరలో చవకగా ఎక్కువపంట పండించాలనే లక్ష్యం సాధించటానికి ట్రాక్టరు వ్యవసాయం అనివార్యం అన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనికేషన్లు

యంత్రాలకు పి. గున్నయ్య విజ్ఞప్తి

పార్వతీపురం, జనవరి 8: భద్రగిరి సీతంపేట ఏజెన్సీ ప్రాంతాలలో కమ్యూనిస్టుల కార్యకలాపాలను అణచివేయడానికి రెవిన్యూశాఖవారు, పోలీసువారు తీసుకుంటున్న చర్యలకు సంతృప్తిని వ్యక్తపరుస్తూ గిరిజనాభివృద్ధి కోసం కొన్ని సూచనలు చేస్తూ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజాకు గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డికి శాసనసభ్యులు శ్రీ పి. గున్నయ్య ఒక వినతి పత్రం సమర్పించారు.

ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిజేషన్ పోకడలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. మొండిమిఖల్‌ను నీలకంఠాపురంతోను, నీలకంఠాపురంను దొనబైతోను, దొనబైని సీతంపేటతోను కలుపుతూ రోడ్లు సత్వరమే నిర్మించాలని ఆయన కోరారు. కొండ లోయల వెంట జీపు హార్న్లను నిర్మించాలన్నారు.

పార్వతీపురం తాలూకాలోని ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామోద్యోగులు లేరని, పాలకొండ ఏజెన్సీ ప్రాంతంలో గ్రామోద్యోగులున్నారని, అయితే ఆ గ్రామాధికారులు ఆ గ్రామంలో నివసించరని శ్రీ గున్నయ్య తమ వినతి పత్రములో పేర్కొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలన్నింటికి గ్రామోద్యోగులు ఉండాలని, వారు ఆయా గ్రామాలలోనే నివసించాలని అన్నారు. ఎక్కువ మంది రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను నియమించవలసిందిగా కూడా ఆయన కోరారు.

మొత్తం ఏజెన్సీ ప్రాంతానికంతటికి ఒక తహసిల్దారు ఉండాలని ఆయనకు తోడ్పడడానికి ఇద్దరు డిప్యూటీ తహసిల్దారులు ఉండాలని తహసిల్దారు ప్రధాన కార్యాలయం ఎల్విన్‌పేటలో ఉండాలని ఆయన సూచించారు.

ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రత్యేకించి ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు ఆధీనంలో ఉంచాలన్నారు.

ప్రస్తుతం అటవీశాఖ సిబ్బంది చాలదని, అందువల్ల ఆ సిబ్బందిని పెంచుదల చేయాలని సూచించారు.

గిరిజన సంక్షేమ శాఖవారు అనేక కేంద్రాలను ప్రారంభించాలనికూడా సూచించారు.

రాష్ట్ర గిరిజన ఆర్థిక సహాయ సంస్థవారు ఎక్కువ డిపోలను ప్రారంభించి గిరిజనులకు ఉపయోగపడాలన్నారు.

బియ్యం మొదలయినవి గిరిజనులకు కంట్రోలు ధరలకు సక్రమంగా అందే విధముగా చూడాలని అన్నారు.

—:o:—

బొంబాయి విశ్వవిద్యాలయ దినోత్సవం

బొంబాయి, జనవరి 8 : బొంబాయి విశ్వవిద్యాలయ దినోత్సవ సందర్భంగా వైస్ ఛాన్సలర్ శ్రీ గజేంద్రగడ్కర్ నాయకత్వాన విశ్వవిద్యాలయ నిధ్యార్థులు ఇటీవల పోర్ట్ ఏరియాలో పూరేగింపు జరిపారు.

విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్, జీన్‌లో నిలబడి పూరేగింపుకు ముందు సాగగా, ఆ వెనుక విశ్వవిద్యాయానికి, అనుబంధ కళాశాలకు చెందిన స్త్రీ, పురుష అధ్యాపకబృందం, ఆ వెనుక విద్యార్థులు, నిధ్యార్థినులు తమ తమ కళాశాలల బెడాలు ధరించి ఈ పూరేగింపులో పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్య కమీషనరు శ్రీ ఎ. జె. నాయుడు ఇటీవల కొత్తగూడెం సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కాశయ్య, జిల్లా పరిషత్ ఛైయిర్మన్ శ్రీ జలగం కొండలరావు, ఖమ్మం జిల్లాకలెక్టరు శ్రీ ప్రేమరాజు మాథుర్‌లు కూడా ఈ చిత్రంలో వున్నారు

వి. సి. సి. స్టోర్సులో నూతన ప్రయోగాలు

సంక్రాంతి నుండి ప్రారంభం

విజయవాడ, జనవరి 8 : విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సులో నూతన సంవత్సరంలో కొన్ని నూతన ప్రయోగాలు జరుగబోతున్నట్లు తెలియవచ్చింది.

పప్పులు, ఉప్పు, నిరపకాయ, చింతపండు వంటి సరుకులు ముందుగా పాక్ చేసి అమ్మటం సంక్రాంతి నుండి ప్రారంభం కావచ్చు అని తెలుస్తోంది. రిపబ్లిక్ దినోత్సవం అనగా జనవరి 26 నుండి సౌందర్య పోషక పరిమళద్రవ్యాలను అమ్మాలని సంకల్పిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇలా నెలకొక నూతన వస్తువు విక్రయాన్ని ప్రవేశ పెట్టటమే కాక యింటింటికి డెలివరీ పద్ధతి కూడా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

1968 సంవత్సరంలో జులై నుండి డిసెంబరు ఆఖరివరకు అనగా 6 నెలలకుగాను వి. సి. సి. స్టోర్సులో అమ్మకాల మొత్తం 48 లక్షల రూపాయలకు దాటినట్లు స్టోర్సు స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. వి. కృష్ణమూర్తి ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. నవంబరు నెలలో 13వ్వర లక్షల రూపాయల విలువ గల వస్తువుల అమ్మకం జరిగిందని స్టోర్సు చరిత్రలోనే ఒక్క నెలలో యింతటి విక్రయం ఎప్పుడు లేదని ఆయన వివరం చేశారు.

—:o:—

లెబనాన్‌లో మళ్ళీ మంత్రివర్గ సంక్షోభం

బేరూట్, జనవరి 7: లెబనాన్ ప్రధాన మంత్రి అబ్దుల్లా అల్—యూఫి నిన్న తన రాజీనామాను గురించి అధ్యక్షుడు చార్లెస్ హెబులో చర్చించినట్లు ప్రకటన చేయడంతో లెబనాన్‌తో మరొకసారి మంత్రివర్గ సంక్షోభం ఏర్పడే సనలు కానవచ్చాయి.

తాను వ్రాతమూలకంగా తన రాజీనామాను అధ్యక్షునికి సమర్పించలేదని డాక్టర్ యూఫి అన్నారు. ప్రభుత్వ భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను అధ్యక్షునిపే పదిలిపేశానన్నారు.

బేరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇజ్రేలీ విమానాలు ఇటీవల దాడి జరిపినప్పటి నుంచీ, జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా మంత్రివర్గం రాజీనామా చేయగలదని లేదు. మంత్రివర్గ విస్తరణ జరగవలగలదని వూహాగానాలు వచ్చినవి.

డాక్టర్ యూఫి గత నవంబర్‌లో రాజీనామా చేసి, తర్వాత అధ్యక్షుని కోరికపై ఉపసంహరించుకున్నారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 8 : కేంద్ర యాత్రికులశాఖ కిందవున్న అన్ని బంగళాలు, హోటళ్ళు మొత్తం 27 యాత్రికుల అభివృద్ధి సంస్థ అజమాయిషీకింద వుంచుతూ ఉత్తర్వులు జారీ అయినవి.

సహకార సంఘాల సమీకరణకార్యక్రమం

మార్కెటింగ్ సమాఖ్య పరిశీలన: గుంటూరు, ఏలూరులలో ట్రాక్టర్ సర్వీస్ స్టేషన్‌ల స్థాపన

హైదరాబాద్, జనవరి 8: రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల చేపట్టనున్న సమీకరణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ సమాఖ్య డైరెక్టర్ల బోర్డు సమీక్ష చేసింది. నిన్న జరిగిన యీ సమావేశం కొనుగోలు చేయడానికి 61 సంఘాలకు సుమారు రు 50 లక్షలమొత్తాన్ని విడుదల చేసింది.

నాగార్జునసాగర్ ప్రాంతానికి ఒకటి గుంటూరులోను పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరులో సరాసరి రెండుట్రాక్టర్ సర్వీసు స్టేషన్‌లను జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యం క్రింద నెలకొల్పాలని కూడా బోర్డు నిశ్చయించింది.

పదివేల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ సహాయంతో గోడౌన్‌లను యీ బోర్డు నిర్మిస్తుంది.

హైదరాబాద్‌లో వేయిటన్నుల శక్తిగల శీతల నిల్వల ఫ్యాక్టరీని నెలకొల్పే విషయాన్ని గురించికూడా చర్చించారు. నల్గొండ, క్రిష్ణా కుశం జిల్లాలలోని సంఘాలు నిర్మించినరైస్ మిల్లులను విద్యుత్తును సరఫరా చేయాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డును కోరాలని కూడా భావించారు.

వాణిజ్య సహకార బ్యాంకులమధ్య సమన్వయం

వాణిజ్య, సహకార బ్యాంకుల మధ్య సమన్వయాన్ని సాధించడానికిగాను ప్రతిరాష్ట్రంలోను సంఘాలను ఏర్పాటు చేయాలనిరాష్ట్ర సహకార బ్యాంకుల సమాఖ్య భారతీయ బ్యాంకుల సంఘం నిశ్చయించారు.

ప్రతిరాష్ట్రంలోనుగల రెండు కేంద్ర బ్యాంకుల, మార్కెటింగ్ సమాఖ్యల అధ్యక్షుల సహకార బ్యాంకులకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్య బ్యాంకుల తరపున ఆంధ్రబ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ గోపాలరావు, సిండికేట్ బ్యాంకు మేనేజరు శ్రీ వి. ఎస్.సర్కార్ ప్రాతినిధ్యం వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.ఎ. మల్‌హోత్రా యీ సంఘానికి కన్వీనరు.

ఈ సంఘం తొలి సమావేశం హైదరాబాదులో యీ నెల 10వ తేదీన జరుగుతుంది.

వాణిజ్య బ్యాంకులు నెలకొల్పినవ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థకు చెందిన శ్రీ రుద్రమూర్తి కూడ యీ సమావేశానికి హాజరు అవుతారు.

మద్రాసులో అమెరికా కాన్సులేట్ జనరల్ నూతన భవనం

మద్రాసు, జనవరి 8 : ఇక్కడి అమెరికన్ కాన్సుల్—జనరల్ కార్యాలయం, అమెరికా సమాచార కేంద్రం కార్యాలయం, నూతన భవనానికి మారాయి. భారత్‌లోఅమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ భవనం అమెరికా భారత ప్రజల చిరకాల మైత్రీ సంబంధాలకు చిహ్నం అని అభివర్ణించారు.

భారతీయ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, సమైక్యత,ఆర్థికాభివృద్ధి, రెండుగొప్ప ప్రజాస్వామిక దేశాలు అయిన, అమెరికా భారత్‌ల మధ్య మైత్రికే కాక, మొత్తం ప్రపంచ శాంతికి చాల ముఖ్యం అనే మా ప్రభుత్వంవిశ్వాసానికి ఈ భవనం దర్పణంవంటిదని పేర్కొన్నారు.

మద్రాసు గవర్నరు సర్దార్ ఉజ్జల్‌సింగ్ మాట్లాడుతూ, అమెరికా, భారత్‌ల మైత్రి సంబంధాలను ప్రస్తావించి, ఈ భవనంవలన ఈ మైత్రి మాత్రమే కాక, శాంతి సౌఖ్యాలకు దోహదం కాగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ నెడుంజెలియన్ మాట్లాడుతూ ఈ భవనం సమైక్యతకు సదవగాహనకు చిహ్నం అని పేర్కొన్నారు.

చంద్రుని చుట్టూ విజయవంతంగాపరిభ్రమించి సురక్షితంగా భూమిని చేరుకున్న అమెరికా రోదసీ యాత్రికులను, గవర్నరు, రాష్ట్ర విద్యామంత్రి ఉభయులూ అభినందించారు.

ఈ భవనం ఢిల్లీలో అమెరికా రాయబార కార్యాలయం భవనాన్ని నిర్మించిన భారతీయ సంస్థ నిర్మించింది. దీనికి 1,244,000 డాలర్లు ఖర్చు అయింది.

వర్తకుల సమస్యా పరిష్కారం నూతన పద్ధతికై అన్వేషణ

ఆంధ్రప్రదేశ్ రిటైల్ కిరాణా మర్చంట్స్ సమావేశంలో అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, జనవరి 8: ఇక్కడ ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రిటైల్ కిరాణా మర్చంట్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు శ్రీ సామిసెట్టి సరసింహారావు ప్రసంగిస్తూ, వర్తకుల సమస్యా పరిష్కారానికి నూతన పంథా అవలంబించవలసి వుంటుందని హెచ్చరించారు. ఈ విషయమై వివిధ ప్రాంతపు వర్తకుల అభిప్రాయం సేకరించటానికి తాము, తదితర కార్యకర్తలు త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య ప్రాంతాలలో పర్యటించబోతున్నామని ఆయన ప్రకటించారు.

కార్యదర్శి శ్రీ కొనిజేటి వెంకటేశ్వరరావు నివేదిక సమర్పిస్తూ 1968 ఏప్రియల్ మే నెలలో తాము కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ అధికారులతో జరిపిన చర్చల సర్వసాధారణంగా ఆహారపదార్థాల కల్తీ నిరోధక చట్టం క్రింద రూపొందించబడిన నిబంధనలకుకొన్ని మార్పులు చేయబడ్డవని అయినప్పటికిచట్టం మార్చేదాకా కృషి సాగవలసివున్నదని వుద్బోధించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభకు శ్రీ కొంజేటి రోశయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించి వర్తకుల సమస్యల పరిష్కారానికి తాము శాయశక్తులా పాటుపడగలమని, యీ కృషిలో రాజకీయాలకు తావు లేదని స్పష్టం చేశారు. ఈ సభలో శ్రీయుతులు పల్లంపాటి రామబ్రహ్మం, గొర్తి సూర్యనారాయణ, తాటికొండ గవర్రాజు, అన్నం సుబ్బారావు, పువ్వాడ వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఎన్నికలు

నూతన సంవత్సరానికి శ్రీయుతులు సామిసెట్టి సరసింహారావు (అధ్యక్షులు), పువ్వాడ వెంకటేశ్వరరావు, విజయవాడ ((ప్రధాన కార్యదర్శి), బీవిరాల గురునాథం (అనకాపల్లి), యం. కృష్ణమూర్తిరావు (కర్నూలు), కొలిసెట్టి గురునాథం (చిలకలూరిపేట) (ఉపాధ్యక్షులు), తాటికొండ గవర్రాజు విశాఖపట్టణం, అన్నం సుబ్బారావు (రాజమండ్రి) విద్యుత్తు పిచ్చయ్య (బంగోలు) సంయుక్త కార్యదర్శులు), పల్లంపాటి శ్రీరామమూర్తి, విజయవాడ, (కోశాధికారి)గా ఎన్నుకోబడ్డారు.

మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

తీర్మానాలు

లోపభూయిష్టమైన ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం అమలు విధానానికి భయపడి సరసరావుపేట వర్తకుడు శ్రీ గుడిపాటి రామసుబ్బారావు ఆత్మహత్య చేసుకున్నారని అభిప్రాయపడుతూ యీ విషయం వెంటనే తగు విచారణ జరిపించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఈ చట్టంలోని లోపాలను ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వివరించటానికిగాను రాష్ట్రంలోని వర్తకులు, వర్తక సంఘాలు ప్రజాభిప్రాయ సేకరణ ఉద్యమం చేపట్టవలసిందిగా తీర్మానంలో కోరారు.

ఆహారపదార్థాల కల్తీ నిరోధనలో వచ్చిన సూర్యులు అమాయక వర్తకులను రక్షించటానికి ఎంతమాత్రం ఉపయోగపడవని 21.5.68 న యీ ఫెడరేషన్ వారు సమర్పించిన విజ్ఞప్తిని పరిశీలించి న్యాయం కలుగచేయవలసిందిగా కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వర్తక లోకముయొక్క కడగండ్లు బాపుకోటానికి వర్తకుల సంఘటనా శక్తి మాత్రమే శరణ్యం కావున ఆంధ్రప్రదేశ్ అంతటా పల్లె, తాలూకా, గ్రామసంఘాలు ఏర్పడి ఆ సంఘాలు యీ ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థలుగా ఏర్పడాలని విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానం చేశారు.

పన్ను రేటులో పాటు ధరలు కూడా ఎన్నో రెట్లు పెరిగినందున ఎప్పుడో నిర్ణయించిన మినహాయింపు టర్నోవరు 10 వేలను 50 వేలకు పెంచవలసిందిగా యింకో తీర్మానంలో కోరారు.

వ్యాపారం చేసుకొనే వర్తకులకు వర్తకం చేసే వివిధ వస్తువులకు వేరే వేరే రైసెన్సులు కాక అన్నిటికి కలిపి ఒకే లైసెన్సు జారీచేయవలసిందిగా కోరుతూ మరో తీర్మానంచేశారు.

కాంపౌండు ఫీజు వసూలుపట్ల నిరసన తెలియచేస్తూ తీర్మానించారు.

ఆత్మార్పణకు బ్రిటన్‌లోని అకాలీదళ్ నాయకునితలంపు

స్థానిక రవాణాసంస్థ సిఖ్కుల పట్ల చూపుతున్న విచక్షణకు నిరసనగా

లండన్, జనవరి 8: తలపాగాలు, గెడ్డాలు వున్న సిఖ్కులను ఉద్యోగాలలో చేర్చుకోనడానికి వోల్వర్ హాంప్టన్ రవాణా సంఘం ఇంకా తన వ్యతిరేకతను కొనసాగించినచో, మూడు నెలల్లో తాను ఆత్మాహుతి చేసుకోనగలనని బ్రిటన్‌లోని సిఖ్కు సమాజం నాయకుడు సోహన్‌సింగ్ జోతీ మొన్న ప్రకటించారు.

ఈ సంఘం తన నిర్ణయాన్ని మార్చుకొనినచో, రెండు నెలల క్రితం సైగాన్ భవుద్ధ భిక్షువులు చేసిన విధంగా నేను ఆత్మాహుతిచేసుకొనగలను అని ఆయనఅన్నారు.

బ్రిటన్‌లోని సిఖ్కులకు ప్రాతినిధ్యం వహించే శిరోమణి అకాలీదల్ అధ్యక్షుడు అయిన జోతీ కింగ్‌స్లీ రోడ్డులోని తన గృహంలో విర్పాటు చేసిన పత్రికాగోష్ఠిలో పై విధంగా హెచ్చరించారు.

జాతి సంబంధాల సంఘానికి తాను దరఖాస్తు చేయగా, ఇది జాతి, వర్ణజాతీయ సంబంధమైన వివక్షత కాదు కనుక, ఈ విషయంలో తాము సూచకంచలేమని వారు అన్నారని జోతీ చెప్పారు. వోల్వర్ హాంప్టన్ సంస్థ తలపాగాలు, గెడ్డాలు లేని సిఖ్కులను మాత్రం ఉద్యోగాలలో చేర్చుకొంటున్నది.

ఈ విషయంలో తాము త్యాగాలకు సిద్ధపడడం తప్ప గత్యంతరం లేదని జోతీ పత్రికా విలేకరులతో అన్నారు. మొదట త్యాగం తాను చేయనున్నానని, దీనికి తాను ప్రతిజ్ఞగానని ఆయన చెప్పారు.

మద్రాసు చతుర్థ ప్రణాళిక

మద్రాసు, జనవరి 8 : "రాష్ట్ర చతుర్థ ప్రణాళిక 575 కోట్లకు తక్కువైతే అంగీకరించేదిలేదు. ఈ సంగతి ప్రణాళిక సంఘానికి స్పష్టంగా చెప్పాలి" అని మద్రాసు న్యాయశాఖామంత్రి శ్రీ మహాదేవన్ ఇటీవల ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం 624 కోట్లకు ముసాయిదా ప్రణాళిక తయారు చేసింది. అయితే ప్రణాళిక సంఘం ఈ మొత్తాన్ని 501 కోట్లకు తగ్గించాలని సూచించింది.

మెనారిటీలకు మాతృభాషలో బోధన

రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత: త్రిగుణసేన్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: భాషా విషయిక అల్పసంఖ్యాకులకు కనీసం ప్రాథమికస్థాయి దశవరకైనా వారి మాతృభాషలో విద్యాబోధన సమకూర్చడం రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యమని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడిక్కడ అన్నారు.

రాష్ట్ర అంజుమన్—తారిఖి—ఉర్దూ వేటి సాయంత్రం ఉర్దూహాలులో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, హిందీ,ఇంగ్లీషు, ప్రాంతీయభాష, మాతృభాషలను విధిగా నేర్పవలసిందని ఆయన భాషావిషయిక అల్పసంఖ్యాకులకు సలహా యిచ్చారు. త్రిభాషా సూత్రాన్ని సమర్థంగా అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం దృష్ట్యా యిది అనివార్యమవుతున్నదన్నారు.

14 భారతీయ భాషలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను ఉగ్గడిస్తూ, తాము ఆతృతతో పుస్తకాలకి ఉర్దు అభివృద్ధికి ఎక్కువ కృషి చేయలేక పోతున్నందుకు ఆయన విచారం ప్రకటించారు. భాషాభివృద్ధి నిధులను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వినియోగించవలసి ఉండడమే దీనికి కారణ మన్నారు. ఉర్దూ మాట్లాడేవారు చెప్పుకోదగ్గ సంఖ్యలోవున్న ఉత్తరప్రదేశ్‌వంటి రాష్ట్రంలో కూడా ఉర్దూ స్కూళ్ళు తెరిచి, భాషను అభివృద్ధి చేయడానికి ఎక్కువ కృషి జరగక పోవడం పట్ల ఆయన విచారం ప్రకటించారు.

విద్య ప్రథమలక్ష్యం విజ్ఞాన సముపార్జన అని, ఉత్పత్తితో దీనికి సంబంధం కల్పించడం రెండవ లక్ష్యమని ఆయన అన్నారు. ఉత్పాదక శక్తి దృష్ట్యా చూస్తే, భాషా విషయిక అల్పసంఖ్యాకులు తమ కాలేజీ విద్యను మాతృభాషలో కొనసాగించడానికి ఆచరణకు సంబంధించిన ఉద్దేశ్యమేమీ లేదని ఆయన చెప్పారు. అందువల్ల వారు దేశభాషను నేర్వడం తప్పనిసరి అవుతున్నదన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ అక్బర్‌అలీఖాన్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, భాషా విషయిక అల్పసంఖ్యాకులు నాలుగు భాషలు నేర్వవలసి వస్తున్నదని, ఆ భారాన్ని తగ్గించడానికి మార్గం కనుగొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంజుమన్ తరఫి—ఉర్దూ కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్ మాట్లాడుతూ, భాషా విషయిక అల్పసంఖ్యాకులు మాతృభాష, ప్రాంతీయభాష నేర్వడం తప్పనిసరి చేయాలని సూచించారు. హిందీ, ఇంగ్లీషు భాషల విషయంలో ఏ భాష నేర్వాలన్నది వారికి వదిలి విషయంగా వదలి వేయాలని, ఆయన చెప్పారు. స్థాపించనున్న జూనియర్ కళాశాలల్లో ఉర్దూ పెక్షన్లు ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్నికలు వాయిదా

నూతన సంవత్సరానికి శ్రీయుతులు సామిసెట్టి సరసింహారావు (అధ్యక్షులు), పువ్వాడ వెంకటేశ్వరరావు, విజయవాడ ((ప్రధాన కార్యదర్శి), బీవిరాల గురునాథం (అనకాపల్లి), యం. కృష్ణమూర్తిరావు (కర్నూలు), కొలిసెట్టి గురునాథం (చిలకలూరిపేట) (ఉపాధ్యక్షులు), తాటికొండ గవర్రాజు విశాఖపట్టణం, అన్నం సుబ్బారావు (రాజమండ్రి) విద్యుత్తు పిచ్చయ్య (బంగోలు) సంయుక్త కార్యదర్శులు), పల్లంపాటి శ్రీరామమూర్తి, విజయవాడ, (కోశాధికారి)గా ఎన్నుకోబడ్డారు.

మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

తీర్మానాలు

లోపభూయిష్టమైన ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం అమలు విధానానికి భయపడి సరసరావుపేట వర్తకుడు శ్రీ గుడిపాటి రామసుబ్బారావు ఆత్మహత్య చేసుకున్నారని అభిప్రాయపడుతూ యీ విషయం వెంటనే తగు విచారణ జరిపించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఈ చట్టంలోని లోపాలను ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వివరించటానికిగాను రాష్ట్రంలోని వర్తకులు, వర్తక సంఘాలు ప్రజాభిప్రాయ సేకరణ ఉద్యమం చేపట్టవలసిందిగా తీర్మానంలో కోరారు.

ఆహారపదార్థాల కల్తీ నిరోధనలో వచ్చిన సూర్యులు అమాయక వర్తకులను రక్షించటానికి ఎంతమాత్రం ఉపయోగపడవని 21.5.68 న యీ ఫెడరేషన్ వారు సమర్పించిన విజ్ఞప్తిని పరిశీలించి న్యాయం కలుగచేయవలసిందిగా కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వర్తక లోకముయొక్క కడగండ్లు బాపుకోటానికి వర్తకుల సంఘటనా శక్తి మాత్రమే శరణ్యం కావున ఆంధ్రప్రదేశ్ అంతటా పల్లె, తాలూకా, గ్రామసంఘాలు ఏర్పడి ఆ సంఘాలు యీ ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థలుగా ఏర్పడాలని విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానం చేశారు.

పన్ను రేటులో పాటు ధరలు కూడా ఎన్నో రెట్లు పెరిగినందున ఎప్పుడో నిర్ణయించిన మినహాయింపు టర్నోవరు 10 వేలను 50 వేలకు పెంచవలసిందిగా యింకో తీర్మానంలో కోరారు.

వ్యాపారం చేసుకొనే వర్తకులకు వర్తకం చేసే వివిధ వస్తువులకు వేరే వేరే రైసెన్సులు కాక అన్నిటికి కలిపి ఒకే లైసెన్సు జారీచేయవలసిందిగా కోరుతూ మరో తీర్మానంచేశారు.

కాంపౌండు ఫీజు వసూలుపట్ల నిరసన తెలియచేస్తూ తీర్మానించారు.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్

ఈ దిగువ తెలిపిన పనులకు నిర్ణీత ఫారములలో వేరు వేరుగా సీల్డ్ టెండర్లు అనుభవము గల కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	టెండర్లు అందుకొను తేది	ప్యాకింగ్,పోస్టేజీలతో సహా టెండరు ఫారముల ఖరీదు
		రు.		రు.
1.	'కే' కాలనీలో IV వ టైపు నివాస గృహములు 12 యూనిట్లు కట్టుట.	1,99,900	7-2-69	15/-
2.	మహారాణిపేటలో V వ టైపు నివాస గృహములు 4 యూనిట్లు కట్టుట.	1,24,450	7-2-69	15/-
3.	డాక్ ప్రాంతములో క్రొత్త ఫైర్ స్టేషన్ కట్టుట.	70,250	7-2-69	10/-

పై పనులకు వేరు వేరుగా టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి తేది 7—2—69 సా॥ 3 గంటల వరకు అందుకొనబడి, అదే రోజు సా॥ 3-05 గంటలకు హాజ

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి 5 వ తేదీన కామన్వెల్త్ ప్రధానమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి లండన్ బయలుదేరుతున్నప్పుడు ఢిల్లీలో పాలం విమాన కేంద్రం నుంచి శ్రీ కె. కె. షా ప్రభృతులు వీడ్కోలు చెప్పారు. (చిత్రంలో కుడివైపు చివరనున్నవారు శ్రీ కె. కె. షా)

సిగిరెట్ నిప్పుకు కుటుంబం ఆహుతి

బేసిల్టే, జనవరి 8 : కాల్చిన సిగిరెట్టును అర్పకుండా అశ్రద్ధగా పారవేసినందువల్ల సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు సంవత్సరాల క్రితం తమ ముగ్గురు పిల్లలను కోల్పోయిన భార్యా భర్తలిరువురూ ఇప్పుడు అదే అశ్రద్ధ కారణంగా తమ ప్రాణాలను కోల్పోయిన ఉదంతం మొన్న ఇక్కడ సంభవించింది.

భర్త పేరు లారెన్స్ హెర్బర్, భార్య థెల్మా. వారిరువురి శవాలూ అగ్ని ప్రమాదంలో కూలిపోయిన వీరి నివాస గృహంలో కనిపించాయి. వీరి గృహం నగరపు దక్షిణ భాగంలో ఉన్నది. వ్రాత బల్లపై కాలుతున్న సిగిరెట్ట పెట్టిన కారణంగా ఈ ప్రమాదం సంభవించిందని అగ్నిమాపక శాఖవారు అన్నారు.

బొంబాయిలో నేరాల సంఖ్య తగ్గుముఖం

బొంబాయి, జనవరి 8: బొంబాయి నగరములో నేరాల సంఖ్య 1967 తో పోల్చినపుడు 1968 లో తగ్గుముఖం చూపినట్లు పోలీసు కమీషనరు శ్రీ మోదక్ ప్రకటించారు.

సిడ్నీ క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియా గెలుపు

సిడ్నీ, జనవరి 8:

ఇక్కడ ఆస్ట్రేలియా - వెస్టిండీస్ జట్లమధ్య జరుగుతున్న మూడవ క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియాజట్టు 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఇంత వరకు జరిగిన మూడు పోటీలలోను ఆస్ట్రేలియా రెండు పోటీలు గెలిచింది. వెస్ట్ ఇండీస్ ఒక పోటీ గెలిచింది.

మూడవ పోటీలో ఆస్ట్రేలియా జట్టు నేడు 10 వికెట్ల తేడాతో, దాదాపు ఒకరోజు వ్యవధి ఉండగానే గెలుపొందినది.

స్కోరు వివరాలు:—

వెస్ట్ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 264, రెండవ ఇన్నింగ్స్‌లో 324.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 547.

రెండవ ఇన్నింగ్స్:—

స్టాక్‌హోల్ (నాటవుట్) 21.

షెహన్ (నాటవుట్) 21.

మొత్తం:—42.

బ్యాటింగ్ చేసిన కాలం 35 నిమిషాలు.

బవులింగ్ వివరాలు:—

హాల్ 2—0—8—0, ఎడ్వర్డ్స్ : 1—0—7—0 కార్యా : 2 0—9—0 లాయిస్:2—0—8—0 కన్హాయ్ :1—1 10—0.

హైదరాబాద్‌లో టెన్నిస్

హైదరాబాద్, జనవరి8 : ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ టెనిస్ పోటీలలో ప్రేమజిత్‌లాల్ నిన్న లుమేనియాఆటగాడు సటాస్‌ను 6—1, 6—1 స్కోరుతో వోడించాడు.

మరో సింగిల్స్‌లో ఎస్. పి. మిశ్రా, రుమేనియాకు చెందిన డ్రోన్‌ను 7—5,6—3 స్కోరులో వోడించాడు. డబుల్స్‌లో డ్రోన్, మార్మరేసూలు మిశ్రా, లాల్‌లను 6—3, 3—6, 6—3 తో వోడించారు.

గుడివాడ షటిల్ బ్యాడ్‌మింటన్ పోటీలు: కాళిదాసు విజయం

గుడివాడ, జనవరి 8: స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఆడిటోరియంలో డిసెంబరు 3, 4, 5 తేదీలలో నిర్వహించబడిన మూడవ వోపెన్ షటిల్ బ్యాడ్‌మింటన్ పోటీలను శ్రీ యం. నారాయణ (రెవిన్యూడివిజనల్‌ఆఫీసరు, గుడివాడ) ప్రారంభించారు. ఈ పోటీలో పురుషుల సింగిల్స్, డబుల్స్, వెట్రన్ సింగిల్స్, స్త్రీల సింగిల్స్ కలిసిమొత్తం 70 టీములు పాల్గొన్నవి. సౌత్ ఈస్టరన్ రైల్వే, వాల్తేరు,సౌత్‌సెంట్రల్‌రైల్వే,విజయవాడ రంగరాయ మెడికల్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజి కాకినాడ, వరంగల్ మెడికల్ కాలేజీ, కొత్తగూడెం, నర్సాపురం, నూజివీడు, చీరాల, మచిలీపట్నం మొదలైన అన్ని పట్టణములలోని ఆటగాండ్రు పాల్గొన్నారు.

ఈ పోటీలో గత 2 సంవత్సరములనుండి విజయము సాధించిన డా. విజయచంద్రజాకబ్ పీటర్, డి రుజోరియా (సౌత్‌సెంట్రల్‌రైల్వే) లను వోడించి కాళిదాసు, రఘురాములు (సౌత్ ఈస్టరన్‌రైల్వే) సింగిల్సులో విన్నరు, రన్నరు గాను డబుల్స్‌లో విన్నరుగాను విజయము సాధించినారు. శ్రీమతి విజయచంద్రజాకబ్, శ్రీమతి నీలకంఠయ్య (విజయవాడ) లను వోడించి కుమారి రాజేశ్వరి (అక్కినేని నాగేశ్వరరావు కళాశాల) విజయము సాధించారు. చక్రవర్తి వెట్రన్స్ విన్నరుగాను, పురుషుల సింగిల్సులో రఘురామ్, డబుల్స్‌లో డా. విజయచంద్ర జాకబ్, పీటర్ డి. రుజోరియా, వెట్రన్స్ సింగిల్సులో రామమూర్తి, స్త్రీల సింగిల్స్‌లో శ్రీమతి నీలకంఠయ్య రన్నర్సుగాను వచ్చారు. సి. హెచ్. నాగేశ్వరరావు (గుడివాడ) హరనాథ్‌ప్రసాద్ (కాకినాడ) ప్రత్యేకబహుమతులను పొందినారు.

ఈ సంవత్సరము కొత్తగా ఏర్పాటు చేయబడిన రెండుట్రోఫీలు కప్పులలో ఒకటి డబుల్స్ విన్నర్సుకు శ్రీ పర్వతనేని వెంకటరత్నం (ప్రెసిడెంటు, అక్కినేని నాగేశ్వరరావు కళాశాల) రెండవది స్త్రీల విన్నర్సు గుడివాడటవున్ గేమ్స్ స్పోర్ట్స్ అసోసియేషన్‌వారు బహూకరించారు.

బహుమతిప్రదాన సభకు శ్రీ యన్. ఆర్. యన్. సుభద్రావారి అధ్యక్షత వహించారు. మేజర్ ఎం. ఎ. కె. రజ్వి విజేతలకు బహుమతి ప్రదానము చేశారు. ఈపోటీలు మరల 1970 జనవరి 2,3,4 తేదీలలో జరుగుతాయి.

విజయవాడలో చెడుగుడు పోటీలు

శ్రీ జవహర్ బాలమండలి కృష్ణలంక (విజయవాడ) ఆధ్వర్యంలో జనవరి 12, 13, 14వ తేదీల్లో, (సంక్రాంతి పండుగ సందర్భం) సబ్ జూనియర్ చెడుగుడు పోటీలు జరుగుతాయి.

బాల క్రీడాకారులందరూ (ఒక్కొక్కరు 180 పౌనుల (ఎత్తు బరువులో) పోటీకి ప్రవేశార్హులు. (1 అడుగు—18 పౌనులు)

ప్రవేశ పత్రాలు జనవరి 18వ తేదిలోపుగా సంపంపల్సి యున్నది. పూర్తి వివరములకు శ్రీ కె. చిన్నా,జవహర్‌బాలమండలి, మెట్లబజారు, కృష్ణలంక, విజయవాడ—2కు వ్రాయవచ్చును.

నాల్గు రాష్ట్రాలలోను కాంగ్రెసుకు మెజారిటీ తథ్యం

మధ్యంతర ఎన్నికల ఫలితంపై నిజలింగప్ప దృఢ విశ్వాసం

కలకత్తా, జనవరి 8:

మధ్యంతర ఎన్నికలు జరిగే నాలుగు రాష్ట్రాలలో కూడా కాంగ్రెసు పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభిస్తుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. నిజలింగప్ప తమ దృఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

విప్రశమ ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రశ్న రాదని అన్నారు.

నిన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ, మిశ్రమ ప్రభుత్వాలు సంతృప్తికరంగా పనిచేయనందువలన అవి అంటే తమకు ఇష్టం లేదన్నారు. పశ్చిమ బెంగాల్ విషయం ముందే స్పష్టంగా చెప్పటం కష్టమనీ, కాని ఏ పార్టీలోను చివరకు లోక్‌దల్‌తో కూడా కలిసి మిశ్రమ పక్షం ఏర్పాటు చేసుకోటానికి, కూటమిగా ఏర్పడటానికి తాము వ్యతిరేకుల మనీ శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెసు స్పష్టమైన మెజారిటీ రాగలదనే విశ్వాసాన్ని వ్యక్తం చేసి, అతుకు బొతుకుల ప్రభుత్వము అర్థికాభివృద్ధికి పనిచేయలేదనే విషయాన్ని ప్రజలు గ్రహించినందువలన కాంగ్రెసు వైపుకు మొగ్గుతారని అన్నారు. గత రెండేళ్ల అనుభవం కూడా వోటర్లు కాంగ్రెసుకు అనుకూలంగా అయినారు, అన్నారు.

దవుర్జన్య విధానాలు అవలంబించే, పక్షపాత వ్యతిరేక పక్షాలయిన అతివాద కమ్యూనిస్టు లదితర పార్టీల గురించి జాగ్రత్తగా పరిశీలించాలనీ, అట్టి పార్టీలు వివిధ మతాల మధ్య సామరస్యంచెడగొడుతున్నాయనీ, అవసరమయితే వాటిని నిషేధించాలనీ, శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు. విలేఖరులు అతివాద కమ్యూనిస్టుల కార్యకలాపాలను నిరోధించటం గురించి అభిప్రాయం ఏమిటని అడగ్గా శ్రీ నిజలింగప్ప పై విధంగా చెప్పారు.

వక్షలైట్లు ఒక పార్టీ ఏర్పాటు చేయకపోయినా, వారి కార్యకలాపాలను అంతం చేసేందుకు చర్యలు గైకొనాలని అన్నారు.

ఈ సందర్భంలో కేరళలో జరిగిన సంఘటనలనుప్రస్తావించి ప్రజల ఆస్తుల రక్షణకు జాగ్రత్త వహించని, తగిన రక్షణ చర్యలను ఏర్పాటు చేయని ప్రభుత్వం కొనసాగటానికి అర్హం కాదనీ అన్నారు.

కేంద్రం జోక్యం చేసుకొనవలసిన పరిస్థితి కేరళలో ఏర్పడిందా అని అడగ్గా, కేంద్రం తీవ్రంగా ఆలోచన చేయవలసిన పరిస్థితి దగ్గరికి వచ్చింది అన్నారు.

—:o:—

భారత్-తాయ్ విమానయాన ఒప్పందం

న్యూఢిల్లీ,జనవరి8:భారత్—తాయ్‌లెండ్ల మధ్య విమాన ప్రయాణాలకు సంబంధించిన కొత్త ఒడంబడికపై వచ్చేవారం బ్యాంకాక్‌లో లోపంకాలు జరుగుతాయి.

పన్నులు చెల్లించే వారిని బాధించే విధానం తగదు

పరిపాలనా సంస్కరణల సంఘం సూచన: బకాయిల వసూళ్లకు కొత్త పద్ధతి

బెంగళూరు జనవరి 8:

పన్నులు చెల్లించేవారిని వేధించక, వారికి సహకరించాల్సిన విధానం వుండాలని పరిపాలనా సంస్కరణల సంఘం ఎత్తిచూపుతూ తన నివేదికలో ప్రధానంగా సిఫారు చేసింది.

పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతప్ప ఈ నివేదికను నిన్న ఇక్కడ పత్రికల వారికి విడుదల చేశారు. ఈ నివేదికను మొన్న ఢిల్లీలో ఉపప్రధాని మొరార్జీదేశాయ్‌కి సమర్పించారు.

అఖిలభారతస్థాయి రిజిస్టరులో పన్ను చెల్లించేవారినందరిని రిజిష్టరు చేయాలని, ప్రత్యేక దర్యాప్తు విభాగాలను పటిష్టం చేసి, వారి నిర్వహణను గురించి సమక్రమంగా పర్యవేక్షణ జరపడం, చట్టంలో అనవసరమైన లొసుగులను తొలగించడం, తాత్కాలిక మదింపులను రద్దుచేయడం, పన్నుల శాసనాల సవరణకు పార్లమెంటులో ప్రత్యేకంగా బిల్లులు ప్రవేశపెట్టడం, చిన్న ఆదాయం పన్ను కేసులు శీఘ్రంగా పరిష్కారం చేసేందుకు వ్యూహం రూపొందించడం, పెద్ద మొత్తాలు పన్నులు చెల్లించే వారిపట్ల ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం మున్నగునవి ఈ సంఘంచేసిన ముఖ్యమైన సిఫార్సులలో కొన్ని.

శ్రీ మహావీర్‌త్యాగి నాయకత్వాన పరిశీలక బృందం చేసిన పరిశోధన ప్రాతిపదికపై పరిపాలనా సంస్కరణల సంఘం తన సిఫార్సులు రూపొందించింది.

ఆదాయంపన్ను మదింపు, పనూళ్లలో పేరుకుపోతున్న బకాయిల సమస్య పరిష్కారానికి కొత్త పద్ధతి ఈ సంఘం సూచించింది. పన్నుల్లో కింద చాలా స్వల్ప ఆదాయాలు వచ్చే వారి విషయంలో మూడు సంవత్సరాలకు మదింపునకు ముందుగా ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని ఈ సంఘం సూచించింది. అధిక ఆదాయం వచ్చే వారి విషయంలో, శీఘ్రంగా కేసుల పరిష్కారానికి గాను శాసనాన్ని విధానాన్ని సరళం చేయాలని సూచించింది.

వసూలు సాధ్యం కాని పద్దుల విషయంలో సీనియర్ అధికారులతో ఏర్పాటు అయే పరిశీలక సంఘాలు చేసే సిఫార్సుల ఆధారంగా అలాంటి పద్దులనుసత్వరంగా ఖాతానుంచి తొలగించాలి. ఇప్పుడు పెక్కు రాష్ట్రాలలో, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వసూలు కార్యక్రమాన్ని, ఆదాయం పన్ను శాఖకే బదిలీ చేయాలి.

పన్నులు చెల్లించే వారికి సహకరించే విధంగా సీనియర్ అధికారులు పని చేయాలని ఇందుకుగాను పన్నుల విషయమై మరులికమైన సారస్యతాన్ని, తేలికగా అర్థమయ్యే విధంగా ప్రచురించాలని, ఆదాయం పన్ను కార్యాలయాలలో పన్నుల వసూలు కౌంటర్ లను ఏర్పాటు చేయాలని, పెద్ద నగరాలలో పన్నులు చెల్లించే వారికి వ్యక్తిగతమైన లెడ్జర్ ఖాతాలు నిర్వహించాలని ఈ సంఘం సూచించింది.

పన్నుల శాసనాల సవరణలు తలపెట్టినప్పుడు వాటిపై వివిధ వర్గాలవారు తమ అభిప్రాయాలు వ్యక్తపరచే అవకాశం కలుగచేసిన తర్వాత మాత్రమే ఈ శాసనాలు సవరించాలని సిఫార్సు చేసింది. ఇందుకు గాను ఈ సవరణలను వార్షికఫైనాన్స్ బిల్లులో చేర్చక, విడిగా బిల్లుల ద్వారా ప్రవేశ పెట్టాలని భావించింది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press. Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone Vijayawada 5667. 5226.

కొద్ది దినముల వరకే
సంక్రాంతికి
10% ప్రత్యేక రిబేటు
అన్ని రకములైన సిల్కు మరియు నూలు బట్టలపై
యివ్వబడును.
హాండ్‌లూమ్ హౌస్,
9, రత్తన్ బజారు, మద్రాసు-3.
1969 జనవరి 12 వ తేదీన కూడా అమ్మకము జరుగును
ias hhfy